19వ వసంతంలోకి..


నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

ప్రకాశం
బాపట్ల

గురువారం | 11 డిసెంబరు 2025 | పేజీలు 8


# తుపానులో మీ కష్టం వెలకట్టలేనిది

- అర్హులైన పారిశుధ్య కార్మికులకు ఇళ్ల స్థలాలు ఇచ్చి ఇళ్లు కట్టిస్తాం
- పిల్లల చదువుకు చేయూతనిస్తాం
- మూడు నెలలకోసారి మెడికల్ క్యాంపులు పెడతాం
- కార్మికులందరికీ గుర్తింపు కార్డులు ఇస్తాం
- బాగా పనిచేసే కార్మికులకు బోనస్‌లు ఇస్తాం
- అందరం కష్టపడి పనిచేసి ఒంగోలుకు మంచి పేరు తీసుకురావాలి
- ఒఎంసి పారిశుధ్య కార్మికులకు ఎమ్మెల్యే దామచర్ల జనార్దన్ భరోసా
- మొంథా తుఫాన్‌లో కష్టపడి పనిచేసిన ఉద్యోగులు, కార్మికులకు ఘనంగా సన్మానం



ఒంగోలు కార్పొరేషన్, మేజర్‌న్యూస్: 'మొంథా తుఫాన్ సమయంలో మీరు పడ్డ కష్టం వెలకట్టలేనిది. ప్రాణాలను సైతం లెక్క చేయకుండా పనిచేశారు. మీ కష్టాన్ని ప్రజలు గుర్తించారు. మేం గుర్తు పెట్టుకుంటాం. ప్రభుత్వం కూడా మన కష్టాన్ని గుర్తించింది. తుపానులో బాగా పనిచేశామని అవార్డులు ఇచ్చి అభినందించింది. ఇదంతా మీరు చేసిన శ్రమ ఫలితమే. నగర ప్రజల కోసం మీరు ఎంతో కష్టపడి పని చేస్తున్నారు. మీకు అండగా ప్రభుత్వం ఉంటుంది. నేనూ ఉంటాను. మీకు ఏ కష్టం వచ్చినా ముందుండి ఆదుకుంటాను. అందరం కలిసికట్టుగా పనిచేసి ఒంగోలు నగరానికి మంచిపేరు తీసుకువద్దాం" అని ఒంగోలు ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్ రావు అన్నారు. మొంథా తుపాను సమయంలో కష్టపడి పనిచేసిన ఒంగోలు నగరపాలకసంస్థ ఉద్యోగులు, సచివాలయ సిబ్బంది, పారిశుధ్య

మిగతా 6లో

## జగన్.. నిన్ను ప్రజలు క్షమించరు

- కోటి సంతకాల పేరుతో కొత్త డ్రామా
- ఐదేళ్లు రాష్ట్రానికి, జిల్లాకు ఏం చేశారో చెప్పాలి
- కనిగిరి నియోజకవర్గం, పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యం
- సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథం
- ప్రైవేట్ పరంతోనే ప్రభుత్వ వైద్యకళాశాలల అభివృద్ధి
- మీడియాతో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి



6 లో...

## అయ్యప్పస్వామి శరణుఘోషతో నగరోత్సవం



8 లో...

మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు

పెద్ద సంఖ్యలో పాల్గొన్న సర్వదీక్షా స్వాములు, భక్తులు


# అమృతమూర్తికి అశ్రునివాళి

నీ చెరగని చిరునవ్వు మా మనస్సులో చిరస్థాయిగా
నిలిచినా నీ మరణం మాకు తీరని లోటు...
నీవు మా నుండి దూరమైన నీ మధుర స్మృతులు,
జ్ఞాపకాలు మా మదిలో పదిలం...
మమ్మల్ని వీడి ఆకస్మిక మరణం పొందిన
మీ పవిత్ర ఆత్మకు శాంతి చేకూరాలని భగవంతుని ప్రార్థిస్తూ...




కీ॥శే॥ శ్రీ మల్లెబోయిన కిషోర్ యాదవ్ గారు
తిరగలదిన్నె గ్రామం, పామూరు మండలం.
జననం : 12-06-1994 మరణం : 27-11-2025

అమ్మ - నాన్న :
మల్లెబోయిన బాలబ్రహ్మయ్య - శ్రీమతి అలివేలు
టీడీపీ మండల బి.సి.సెల్ అధ్యక్షులు, పామూరు
మరియు కుటుంబసభ్యులు

పెద్దకర్మ : తేది : 11-12-2025, గురువారం ఈ.సి.ఐ.ఎల్.హెచ్.బి. కాలనీ, మౌలాలీ, హైదరాబాద్‌లోని మా స్వగృహము నందు జరుగును.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

# ఎమ్మెల్యే కొండయ్య చొరవతో రహదారులకు మహర్దశ



చీరాల మేజర్‌న్యూస్‌: చీరాల, వేటపాలెం మండలాల్లో గ్రామీణ రహదారుల అభివృద్ధికి శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్య సిఫార్సుతో రూ.10 కోట్లు మంజూరు చేయబడ్డాయి. మొత్తం 20 కిలోమీటర్ల పీఆర్ రోడ్ల ఆధునికరణకు ఆర్థిక మంజూరీ లభించింది. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడుకు ఉపముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.నిధులు మంజూరు అయినా ప్రధానరోడ్లు వివరాలు వేటపాలెం-తిమ్మసముద్రం రూ. 3.21 కి.మీరూ. 1.77 కోట్లుబీ ఈపురుపాలెం-గవిని వారి పాలెం రోడ్డు హై పుల్లాయి పాలెం వయా వెదుళ్ళపల్లి రూ. 3.558 కి.మీ,2.06 కోట్లుబీ దండుబాట రోడ్డు టు రంగప్ప నాయుడు వారి పాలెం వయా రాంపేరు 3.186 కి.మీ 1.78 కోట్లుబీ జీబీసీ రోడ్డు టు గాంధీనగర్ వయా చీరాల నగర్ కొత్తపాలెం ు 3.064 కి.మీ 1.53 కోట్లుబీ స్వర్ణ రోడ్డు టు స్తంభాలరేవు రోడ్డు చీరాల నగర్ 2.569 కి.మీ1.41 కోట్లు చెన్నకేశవ స్వామి టెంపుల్ టు దండుబాట టు పాత చీరాల రోడ్డు1.788 కి.మీ రూ.0.29 కోట్లుబీ వాడరేవు టుబుర్లవారిపాలెం వయా కీర్తి వారి పాలెం 1.594 కి.మీ0.62 కోట్లు ఏసోబు నగర్ టు బోయినవారిపాలెం రూ. 1.0 కి.మీ రూ. 0.28 కోట్లు మొత్తం 20 కి.మీ సుమారు 10 కోట్లు మంజూరు అయ్యాయి.ప్రజల ప్రయాణాల సౌకర్యం కోసం నూతన రహదారులకు నిధులు మంజూరు చేయించిన శాసనసభ్యులు మద్దులూరి మాలకొండయ్యకు చీరాల నియోజకవర్గ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుకుంటున్నారు.



## డిఫెన్స్ అకాడమీ విద్యార్థులకు డ్రెస్ అందజేత

నగరం, మేజర్‌న్యూస్‌: గ్రామీణ ప్రాంత వాతావరణంలో నివశించే విద్యార్థులు కృషి, పట్టుదల, అంకిత భావంతో సామాజిక దృక్పథంతో అభివృద్ధి సాధించేందుకు డిఫెన్స్ అకాడమీ ఏర్పాటు చేశామని స్థానిక శ్రీ వెలగపూడి రామకృష్ణ స్మారక కళాశాల సెక్రటరీ కరస్పాండెంట్ వల్లభనేని బుచ్చయ్యచౌదరి అన్నారు. బుధవారం కళాశాలలో నిర్వహించిన కార్యక్రమంలో ఆయన అకాడమీ విద్యార్థులకు డ్రెస్ అందజేశారు. కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ అనగాని హరికృష్ణ, ఇంటర్మీడియెట్ ఇన్‌చార్జి ప్రిన్సిపల్ నాయుడురెడ్డి, ఫిజికల్ డైరెక్టర్ వి. సాంబమూర్తి, కార్యాలయ సూపరింటెండెంట్ పి. అమరేష్‌రెడ్డి, అధ్యాపక, అధ్యాపకేతర సిబ్బంది పాల్గొన్నారు.

## నేడు ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం



భట్టిప్రోలు, మేజర్‌న్యూస్‌: భట్టిప్రోలు మండల పరిషత్ సర్వసభ్య సమావేశం ఈనెల 11వ తేదీ జరుగుతున్నదని మండల ప్రజా పరిషత్ అభివృద్ధి అధికారిని ఎస్ వెంకటరమణ బుధవారం తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ గురువారం మధ్యాహ్నం గం 2.30 లకు పరిషత్ సమావేశ హాలులో మండల పరిషత్ అధ్యక్షురాలు దావులూరి వెంకట లలిత కుమారి అధ్యక్షతన జరగనున్నట్లు ఆమె పేర్కొన్నారు.ఈ సమావేశానికి మండల పరిధిలోని అధికారులు కార్యదర్శులు వివిధ శాఖల అధికారులు జెడ్పిటిసి,ఎంపీటీసీలు, సర్పంచులు పాల్గొని సభను విజయవంతం చేయాలని ఆమె కోరారు.



## ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా వైసిపి పోరాటం

చీరాల మేజర్‌న్యూస్‌: ప్రభుత్వ మెడికల్ కాలేజీలను ప్రైవేటీకరణ చేయాలన్న కూటమి ప్రభుత్వ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ, వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ చేపట్టిన ప్రజా ఉద్యమంలో భాగంగా కోటి సంతకాల సేకరణ కార్యక్రమం చీరాల నియోజకవర్గంలో విస్తృతంగా నిర్వహించారు. బుధవారం రామకృష్ణాపురం క్యాంపు కార్యాలయం నుండిచీరాల నియోజకవర్గ వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ ఇంఛార్జి కరణం వెంకటేష్ బాబు జెండా ఊపి కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సేకరించిన సంతకాల పత్రాలను బాపట్ల జిల్లా వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో అందజేశారు. ఈ సందర్భంగా కరణం వెంకటేష్ మాట్లాడుతూ కూటమి ప్రభుత్వం ఆరోగ్య రంగాన్ని బలహీనపర్చే విధానాలను అడ్డుకునే క్రమంలో ఈ సంతకాల సేకరణ కార్యక్రమంకు ప్రజల్లో మంచి స్పందన వచ్చిందని తెలిపారు.ఈ కార్యక్రమంలో చీరాల నియోజకవర్గ పరిశీలకులు లిమోదుగుల బసవపున్నారెడ్డిలి, నియోజకవర్గానికి చెందిన వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ అనుబంధ విభాగాల అధ్యక్షులు, కమిటీ సభ్యులు, నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.




## రోటరీ ఆధ్వర్యంలో మోడల్ టెస్ట్ పేపర్, బుక్స్ వితరణ

అద్దంకి, మేజర్‌న్యూస్‌: రోటరీ రోటరీ క్లబ్ ఆఫ్ సింగర కొండ అద్దంకి ఆధ్వర్యంలో సీనియర్ రొటేరియన్ పువ్వాడ రామ కోటేశ్వరరావు ఆర్థిక సౌజన్యంతో తిమ్మాయపాలెం జడ్పీ హైస్కూల్ పదవ తరగతి విద్యార్థులు 140 మందికి రూ. 15000/- పదిహేను వేల రూపాయలు విలువైన మోడల్ టెస్ట్ పేపర్ బుక్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు పెంట్యాల గంగాధర రావు, రోటరీ అధ్యక్షులు బాచిన శివధర పూర్?చంద్రరావు,సెక్రటరీ అలహరి హరిప్రసాద్, ట్రెజరర్ తమ్మన శ్రీనివాసరావు, రోటరీ బేసిక్ ఎడ్యుకేషన్ డైరెక్టర్ అన్నంగి సుబ్బారావు, చప్పిడి వీరయ్య, గూడా లక్ష్మీరెడ్డి, చిన్ని కామేశ్వరరావు, పాఠశాల ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు. మోడల్ టెస్ట్ పేపర్ బుక్స్ బాగా చదివి విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలని పలువురు పేర్కొన్నారు.

## కావూరివారిపాలెంలో శక్తి టీం అవగాహన



చీరాల రూరల్, మేజర్‌న్యూస్‌: చీరాల, డిసెంబర్ 10: చీరాల మండలం కావూరు వారి పాలెం గ్రామంలోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలలో శక్తి టీమ్ ఆధ్వర్యంలోబుధవారం అవగాహన కార్యక్రమం నిర్వహించారు. బాపట్ల జిల్లా ఎస్పీ ఉమామహేశ్వరరావు ఆదేశాలతో, చీరాల డీఎస్పీ మొయిన్ పర్యవేక్షణలో WASI 696 శివకుమారి ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. పిల్లలు, మహిళలపై జరుగుతున్న నేరాలను అరికట్టడం శక్తి టీమ్ ప్రధాన లక్ష్యమని శివకుమారి వివరించారు. పిల్లలకు గుడ్ టచ్ అండ్ బ్యాడ్ టచ్ గురించిన అవగాహన కల్పించడం, బాధలో ఉన్న మహిళలకు తక్షణ స్పందన ఇవ్వడం, హింసకు గురైన మహిళలకు సహాయం చేయడం, సైబర్ నేరాలపై జాగృతి కల్పించడం, సూసైడ్ ప్రయత్నాలను అరికట్టి కౌన్సిలింగ్ అందించడం వంటి సేవలు శక్తి టీమ్ నిర్వహించే ముఖ్య బాధ్యతలని తెలిపారు. డయల్ 100, 112, 1090 మరియు శక్తి యాప్ ఉపయోగం గురించి గ్రామంలోని మహిళలకు వివరించారు. ఈ కార్యక్రమానికి హాజరైన ఎంపీపీ స్కూల్ ఉపాధ్యాయులు పుష్పలత, అశ్విని మాట్లాడుతూ మా పాఠశాలలో శక్తి టీమ్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం ఎంతో అభినందనీయమన్నారు .గ్రామస్తులు శక్తి టీమ్ సేవలను ప్రశంసిస్తూ కార్యక్రమానికి మంచిస్పందన ఇచ్చారు.

## దేవస్థానం హుండీ ఆదాయం రూ.17,47,923లు



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్‌: ప్రముఖ పుణ్యక్షేత్రం మిట్టపాలెం శ్రీనారాయణ స్వామి దేవస్థానం హుండీల ఆదాయం రూ.17,47,923లు వచ్చినట్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి శ్రీగిరిరాజు నరసిం హ బాబు తెలిపారు. మంగళవారం దేవస్థానం ఆవరణలో దేవాదాయ శాఖ జిల్లా అధికారి యం.పానకాల రావు, డివిజన్ అధికారి జి.సత్యనారాయణ పర్యవేక్షణ లో హుండీల లెక్కింపు చేపట్టారు. ఈ సంద ర్భంగా ప్రధాన హుండీల ద్వారా రూ.16,91, 950లు, అన్నదాన హుండీ ద్వారా రూ.55, 973లు వచ్చినట్లు 3నెలల 9 రోజులకు మొత్తం రూ.17,47,923లు, 94 గ్రాముల బంగారం, 6కేజీల 233 గ్రాముల వెండి వచ్చినట్లు ఇఓ తెలిపారు. కార్యక్ మలో దేవాదాయ శాఖ అధికారులు పానకాల రావు, జి.సత్యనారా యణ, శ్రీగిరిరాజు నరసిం హా బాబు, ధర్మకర్త కొమ్మినేని చిన ఆదినారా యణ, అర్చకులు యం.ప్రసాద్ శర్మ, కెనరా బ్యాంక్ అధికారులు, పోలీస్ సిబ్బంది, దేవ స్థానం సిబ్బంది, ఉచిత సేవదారులు పాల్గొన్నారు.

## భూసారాన్ని కాపాడుకుంటే అధిక దిగుబడి



నగరం, మేజర్‌న్యూస్‌: నేల మానవునికి ప్రకృతి ప్రసాదించిన గొప్ప సహజ సంపద యని, సహజ వనరులైన నేల, నీరు, గాలి, భూసారాన్ని కాపాడుకుంటూ నాణ్యమైన అధిక దిగుబడి సాధించాలని బాపట్ల ఏరువాక కేంద్రం శాస్త్రవేత్త డాక్టర్ అమృతరాజు అన్నారు. బుధవారం మండల పరిధి లోని బోరమాదిగపల్లి రైతు సేవా కేంద్రం పరిధిలో నేల ఆరోగ్యం-సారవంతమైన నేల కార్యక్రమంపై నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడు తూ ఎల్లప్పుడూ నేలను ఆరోగ్యంగా ఉంచుకో వాలని, పంటలకు పోషకాలు, నీరు, గాలి సమృ ద్ధిగా అందిస్తే వేర్ల పెరుగుదలకు తోడ్పడుతుంద న్నారు. సారవంతమైన నేల ఇసుక, బంకమట్టి, రేగడిమట్టిల మిశ్రమం కలిగి వున్నందున నీరు పారుదల, నీటిని నిలుపుకునే శక్తి కలిగి వుంటాయని అచ్యుత రాజు అన్నారు. రేపల్లె సహాయ వ్యవసాయ సంచాలకులు ఎ. లక్ష్మి మాట్లాడుతూ నేల ఆరోగ్యాన్ని కాపాడుకు నేందు కు నేలను దున్నకుండా పంటలు పండించటం, కప్పు పంటలు, రసాయనిక ఎరువుల వాడకం తో నేల క్షీణత తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో స్థానిక మండల వ్యవసాయాధికారి వి. రమేష్ బాబు, వ్యవసాయ విస్తరణాధికారులు కె. నాగశ్రీనివా సరావు, కెవికెవివి ప్రసాద్, బెల్లంవా రిపాలెం సర్పంచ్ పి. శివరాంబాబు, గ్రామ వ్యవసాయ సహాయకుడు పి. చైతన్య, రైతులు పాల్గొన్నారు.



## క్రీడలు మానసిక వికాసానికి దోహదం

టంగుటూరు, మేజర్‌న్యూస్‌: క్రీడలు మానసిక వికాసానికి దోహదపడతాయని జిల్లా విత్ ఆఫీసర్ మహేందర్ రెడ్డి పేర్కొన్నారు. మండలంలోని జమ్ములపాలెం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు బుధవారం మేరా భారత్ ప్రకాశ్ వారి ఆధ్వర్యంలో బ్లాకివర్ స్పోర్ట్స్ మీట్ నిర్వహణ జరిగింది. ఈ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ క్రీడలు శారీరక, మానసికంగా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు రాంబాబు, పిడి అశోక్ బాబు తదితరులు పాల్గొన్నారు. ఈ క్రీడల్లో పెద్ద ఎత్తున యువకులు, విద్యార్థులు పాల్గొని వాలీబాల్, ఖోఖో, షార్ట్ పుట్, రన్నింగ్ పోటీల్లో పాల్గొని తన క్రీడా ప్రతిభను కనపరిచారు.



## వల్లూరమ్మ దేవస్థానం ఆదాయం రూ.9లక్షలు

టంగుటూరు, మేజర్‌న్యూస్‌: మండలంలోని వల్లూరు గ్రామంలో వేంచేసియున్న శ్రీ వల్లూరమ్మ దేవస్థానం నందు బుధవారం చీరలు, జాకెట్లు పోగు చేసుకునే బహిరంగ వేలంకు రూ.9లక్షల 7వేలు ఆదాయం వచ్చినట్లు దేవాలయ కార్యనిర్వాహణాధికారి బి.రమేష్ బాబు తెలిపారు. ఈ కార్యక్రమంలో ధర్మాదాయ శాఖ సిబ్బంది, ధర్మకర్తల సభ్యులు సుమన్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్యామ్‌దర్శన్‌ను ఆశీర్వదించిన కదిరి

సియస్‌పురం, మేజర్‌న్యూస్‌: మండల కేంద్రమైన సియస్పురం పట్టణానికి చెందిన ప్రముఖ నాయకులు సంగిశెట్టి రమేష్ సోదరుడు సంగిశెట్టి సురేష్, వైష్ణవి దంపతులు కుమారుడు శ్యామ్ దర్శన్ పుట్టిన రోజు సందర్భంగా బుధవారం కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు పాల్గొని చిన్నారిని ఆశీర్వదించి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. కార్యక్రమంలో కదిరి బాబురావు వెంట సంగిశెట్టి బ్రదర్స్, కుటుంబ సభ్యులు, అభిమానులు, స్థానికులు ఉన్నారు.

# సురక్షిత తాగునీరు అందించాలి: కలెక్టర్

చీమకుర్తి, మేజర్‌న్యూస్: ప్రజలకు సురక్షిత తాగునీరు అందించేలా అన్నీ చర్యలు తీసుకోవడం జరుగుచున్నదని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. జల సురక్ష కార్యక్రమంలో భాగంగా బుధవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, శాసన సభ్యులు బిఎన్.విజయకుమార్‌తో కలసి చీమ కుర్తిలో గల తాగునీటి సరఫరా యూనిట్‌ను సందర్శించి ఫిల్టర్ బెడ్‌ను, నీటి సరఫరా విధానాన్ని, తాగునీటి సాంద్రతను పరిశీలించి, నీటిని ఎప్పుడు టెస్ట్ చేసారు, ఎప్పుడు క్లోరినేషన్ చేసారు, ఎప్పుడు ట్యాంక్‌ను క్లీన్ చేసారు. తదితర వివరాలను గ్రామీణ నీటి సరఫరాశాఖ అధికారులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు సురక్షిత తాగునీరు అందించాల్సిన భాధ్యత అధికారులపై ఉందన్నారు. అందుకనుగుణంగా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్, ఆర్డబ్ల్యూఎస్ అధికారులను ఆదేశించారు. అనంతరం పాటిమీదపాలెం గ్రామాన్ని సందర్శించి కుళాయిల ద్వారా సరఫరా చేస్తున్న తాగునీటిని పరిశీలించారు. ఈ సందర్భంగా గ్రామస్థులతో




మాట్లాడుతూ, సక్రమంగా తాగునీరు వస్తున్నదా, అని అడిగి తెలుసుకోవడం జరిగింది. ఇటీవల వెలుగు చూస్తున్న స్క్రబ్ టైఫస్ వ్యాధిపై వైద్య ఆరోగ్య సిబ్బంది అవగాహన కల్పించారా అని జిల్లా కలెక్టర్, గ్రామస్తులను అడగగా, వైద్య సిబ్బంది స్క్రబ్ టైఫస్ వ్యాధి గురించి తెలపడం జరిగిందని గ్రామస్తులు జిల్లా కలెక్టర్‌కు తెల్పారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, స్క్రబ్ టైఫస్ వ్యాధి ప్రాణాంతకమేమీ కాదని, ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, జ్వరం, ఇతర అనుమానిత లక్షణాలు ఏమైనా ఉంటే తక్షణమే ప్రభుత్వ ఆసుపత్రికి వెళ్తే నయం అవుతుందన్నారు. నిర్లక్ష్యం చేయవద్దని ప్రజలకు ఆయన పిలుపు నిచ్చారు. జిల్లా కలెక్టర్ వెంట ఎస్.డి.సి శ్రీమతి విజయజ్యోతి, ఆర్డిఓ శ్రీమతి లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, స్థానికి రెవెన్యూ, మునిసిపల్, ఆర్‌డబ్ల్యూఎస్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.



## గిరిజన గురుకుల బాలుర విద్యాలయాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర విద్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, శాసన సభ్యులు బిఎన్.విజయకుమార్‌తో కలసి ఆకస్మిక తనిఖీ చేసి, విద్యాలయంలో విద్యార్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన విధానం ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్ధులతో కొంత సేపు ముచ్చటిస్తూ, సిలబస్ ఎంతవరకు అయింది, ఉపాద్యాయులు బోధన సక్రమంగా చెపుతున్నారా, స్టడీ మెటీరియల్ ఇచ్చారా, వందరోజుల ప్రాక్టీస్ విధానం గురించి అడిగి తెలుసుకున్నారు. స్టడీ మెటీరియల్ ఇచ్చారని, సిలబస్ పూర్తి అయిందని విద్యార్ధులు జిల్లాకలెక్టర్‌కు తెలపడం జరిగింది. బోధనా సిబ్బంది విద్యార్థులకు అర్ధమయ్యే రీతిలో బోధన చేసి, ఉతీర్ణతా శాతం పెంచేలా చూడాలన్నారు. విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, టాయిలెట్లు పూర్తి పరిశుభ్రతతో ఉండాలన్నారు. అనంతరం విద్యాలయంలో టాయిలెట్లను పరిశీలించారు. మరమ్మత్తులకు గురైన టాయిలెట్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, డిటిడబ్ల్యూఓ శ్రీమతియా వరలక్ష్మి, స్థానికి రెవెన్యూ, విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా బాచిన నియామకం

పంగులూరు, మేజర్‌న్యూస్: ఆంధ్రప్రదేశ్ హైకోర్టులో భారత కేంద్ర ప్రభుత్వం తరపున వాజ్యాలు వాదించేందుకు, జె.పంగులూరు గ్రామానికి చెందిన న్యాయవాది బాచిన హనుమంతరావు ను కేంద్ర న్యాయ మంత్రిత్వ శాఖ నియమిం చింది. ఈ పదవి మూడేళ్ల పాటు కొన సాగానుంది. గతంలో బాచిన హనుమంతరావు హైకోర్టు న్యాయవాద సంఘానికి కార్యదర్శిగా పనిచేశారు, పలు నేషనలైజ్డ్ బ్యాంకులకు ప్యానెల్ అడ్వకేట్‌గా ఉన్నారు. హనుమంతరావు కేంద్ర ప్రభుత్వ న్యాయవాదిగా నియమించడం పట్ల గ్రామ ప్రజలు హర్షం వ్యక్తం చేశారు. పలువురు నాయ కులు గ్రామస్తులు హనుమంతరావుకు అభినంద నలు తెలియజేశారు.



## వివాహ వేడుకలో టిడిపి నాయకులు

దర్శి, మేజర్‌న్యూస్: మండలంలోని రామచంద్రాపురం గ్రామానికి చెందిన తెలుగుదేశం పార్టీ బూత్ కన్వీనర్ రావి నూతల కృపారావు, షేభారాణిల వివాహం దర్శి కురిచేడు రోడ్‌లోని పి.టి.ఎస్ కళ్యాణ మండపంలో జరిగింది.



నూతన వదూ వరులను దర్శి నియోజకవర్గ మాజీ శాసన సభ్యులు నారపుశెట్టి పాపారావు, దర్శి మండల తెలుగుదేశంపార్టీ అధ్యక్షులు మారెళ్ల వెంకటేశ్వర్లు, నాయకులు పాల్గొని ఆశీర్వదించారు.

## గనివానిపాడులో టిడిపి నాయకులు సంబరాలు

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: మార్కాపురం జిల్లా ఏర్పాటుకు ఆమోదం తెలటం పట్ల మునగపాడు పంచాయతీ బసాపురంలో టిడిపి నాయకులు



బుదవారం రాత్రి బాణసంచా కాల్చి సంబరాలు నిర్వహించారు. ఎన్నికల్లో మార్కాపురం జిల్లా ఏర్పాటు హామీని నెరవేర్చిన ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడుకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి కృషిని కొనియాడారు. టిడిపి మండల కన్వీనర్ మూర బోయిన బాబురావు మాట్లాడుతూ వెనుక కబడిన ప్రాంతాన్ని జిల్లాగా ఏర్పాటు చేయటం ఈ ప్రాంత వాసులకు వరమని, నిరుద్యోగ యువతకు ఉపాధి లభిస్తుందని అన్నారు. జిల్లా ఏర్పాటు ఆమోదిం చటం పట్ల కృతజ్ఞతగా సీఎం, ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డిలను కొనియాడాతూ జేజేలు పలి కారు. గ్రామంలోని నాయకులు కార్యకర్తలు, మహిళలు సీఎం, ఎమ్మెల్యే కందుల చిత్రపటాలకు పాలాభిషేకం చేస్తూ హర్షద్వానాలతో సంబరాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వెలుగొండ ఆలయ ఉత్సవ కమిటీ చైర్మన్ కుందూరు కాశిరెడ్డి, మాజీ మండల టిడిపి కన్వీనర్ తాతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, రేగడిపల్లి సింగిల్ విండో అధ్యక్షులు కనకం నరసింహారావు, తెలుగు యువత నియోజకవర్గ నాయకులు ముప్వా కాటం రాజు, గొట్లగట్టు సర్పంచ్ పెరికే సుఖదేవ్ నాయకులు నారాయణ తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు




పంగులూరు, మేజర్‌న్యూస్: సమగ్ర యాజమాన్య పద్ధతులు ఉపయోగించుట వల్ల భూసారం భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం రామకూరు నార్నివారిపాలెంలో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడవాలని తద్వారా ఎరువులు పై అధిక ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా ఉండాలని వ్యవసాయ అధికారి రైతులను కోరారు. ప్రయోజనకరమైన సూక్ష్మజీవుల నాశనం అవుతుందని, తేమ నిలుపుకొనే సామర్థ్యం తగ్గుతుందని, నేల ఆమ్లత్వం పెరుగుతుందని, కాలుష్యం కారణంగా ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని రైతులకు డి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సదస్సులో వ్యవసాయ సహాయకుడు సిహెచ్.హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

## కొనకనమిట్లలో స్క్రబ్ టైఫస్ కలకలం

### అంబాపురంలో ఒకరికి నిర్ధారణ

కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండలంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి కలకలం సృష్టించింది. తాజాగా మండలంలోని అంబాపురం గ్రామంలో ఒక వ్యక్తికి ఈ వ్యాధి సోకినట్లు ప్రభుత్వ వైద్యులు గుర్తిం చారు. వ్యాధి నిర్ధా రణ అయిన బాధి తుడికి మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం వెంటనే ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రస్తు తం అతనికి అక్కడ చికిత్స జరుగు తోంది. ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ సురేఖ వెల్లడించారు. ఈ నేపథ్యంలో, వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు మండలంలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పురుగులు కుట్టకుండా నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు. స్క్రబ్ టైఫస్ అనేది పురుగులు కాటు ద్వారా సంక్రమించే ప్రమాద కరమైన బ్యాక్టీరియా వ్యాధనీ. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



## వైద్య ఆరోగ్యశాఖ రుద్రవరంలో ముమ్మర సర్వే



సంతనూతలపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని రుద్రవరంలో స్కబ్ టైపస్ విషపు పురుగు కుట్టి గ్రామానికి చెందిన కోయ నాగేంద్రమ్మ మృతి చెందడంతో బుధవారం గ్రామంలో జిల్లా మలేరియా అధికారి మధుసూదన్‌రావు ఆధ్వర్యంలో ఒంగోలు రిమ్స్ వైద్య బృందం ముమ్మర సర్వే నిర్వహించారు. నాగేంద్రమ్మకు ఈ విషపు పురుగు పొలములో కుట్టినదా, ఇంటి పరిసరాలలో కుట్టిందా తదితర సర్వేను చేపట్టారు. వ్యాధి నిర్ధారణ పై వైద్య బృందం సర్వే చేశారు. వ్యాధి గురించి సర్వే విశ్లేషణ చేపట్టారు. వైద్య బృందం ఆధ్వర్యంలో ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రత్యేక వైద్య బృందం ఈ సందర్భంగా విచ్చేశారు.

## దశదినకర్మ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శీలంవారిపల్లె గ్రామానికి చెందిన విశ్రాంత ప్రత్యేక కలెక్టర్ పిడుగుబాబురావు మాతృమూర్తి మంగమ్మ దశదినకర్మ వేడుకల్లో బుధవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కనిగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వరికూటి నాగరాజు పాల్గొని మంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమం లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, జనసేన సమన్వయకర్త నాగరాజు,మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, జనసేన కన్వీనర్ జానపాటి రాజా, షేక్ అబ్దుల్లా, టి.శేషయ్య, పలువురు నాయకులు అభిమానులు ఉన్నారు.



సూర్య
www.suryaa.com



# భూసేకరణ నిధుల చెల్లింపునకు ప్రభుత్వ ఉత్తర్వులు



అద్దంకి, మేజర్‌న్యూస్: నార్కెట్‌పల్లి - అద్దంకి - మేదరమెట్ల (నామ్) రహదారి విస్తరణ పనులకు సంబంధించి రాష్ట్ర ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకున్నట్లు రాష్ట్ర ఇంధన శాఖ మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. గత పదేళ్లుగా భూసేకరణకు అవసరమైన నిధుల మంజూరులో జాప్యం కారణంగా అద్దంకి మండలంలోని చక్రాయపాలెం, గోపాలపురం గ్రామాలు, అలాగే సంతమాగులూరు మండలం పరిధిలోని ఏల్చూరు గ్రామాల వద్ద రహదారి విస్తరణ పనులు నిలిచిపోయాయని మంత్రి వివరించారు. ఈ అంశాన్ని పలు మార్లు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లినట్లు తెలిపారు. రెండు తెలుగు రాష్ట్రాలను కలిపే అత్యంత కీలకమైన ఈ రహదారిలో ప్రమాదకర మలుపుల కారణంగా తరచుగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న విషయాన్ని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వివరించామని, ప్రజల భద్రతను దృష్టిలో ఉంచుకుని సీఎం చంద్రబాబు నాయుడు నామ్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణకు నిధులు కేటాయించాలని సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేసినట్లు చెప్పారు. ఆ మేరకు బుధవారం నాడు నామ్ రోడ్డు విస్తరణకు సంబంధించి భూసేకరణకు రూ.3.44 కోట్లు మంజూరు చేస్తూ ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసిందని మంత్రి గొట్టిపాటి రవి కుమార్ పేర్కొన్నారు. రహదారి విస్తరణ కోసం మంజూరైన నిధులను త్వరలోనే చక్రాయపాలెం, గోపాలపురం, ఏల్చూరు గ్రామాల పరిధిలో భూసేకరణ నిమిత్తం నిధులను రైతులకు చెల్లించి, రహదారి విస్తరణ పనులను వేగవంతం చేయనున్నట్లు మంత్రి గొట్టిపాటి రవి కుమార్ తెలిపారు. ఈ రహదారి విస్తరణ పూర్తైతే ప్రయాణికులకు మరింత సురక్షితమైన ప్రయాణం, ఈ ప్రాంతాభివృద్ధికి ఊతం లభిస్తుందని మంత్రి గొట్టిపాటి వివరించారు.



## కేంద్ర ఆయుష్ శాఖ మంత్రితో ఎంపి తెన్నేటి కృష్ణప్రసాద్ భేటీ

బాపట్ల, మేజర్‌న్యూస్: ఆయుష్ మంత్రిత్వ శాఖ సలహా కమిటీ శాశ్వత ప్రత్యేక ఆహ్వానితులు, బాపట్ల పార్లమెంట్ సభ్యులు తెన్నేటి కృష్ణ ప్రసాద్, మంగళవారం న్యూఢిల్లీలో కేంద్ర ఆయుష్ శాఖ గౌరవనీయ మంత్రి ప్రతాప్ రావు జాదవ్ జీ తో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఆయన బాపట్ల నియోజకవర్గానికి సంబంధించి వినతి పత్రాన్ని మంత్రి కి సమర్పించారు.ప్రాంతీయ శిక్షణా సంస్థ (Regional Training Institute) ఏర్పాటు. బాపట్లలో ఒక ప్రాంతీయ శిక్షణా సంస్థను ఏర్పాటు చేయాలని ఎంపీ కోరారు. దీని ద్వారా ఆయుష్ విధానాలపై విస్తృతమైన శిక్షణ అందించడానికి, ఈ ప్రాంతంలో ఆయుష్ వైద్య విద్యను బలోపేతం చేయడానికి అవకాశం లభిస్తుంది.జిల్లా యోగా, ఆయుష్ వెల్‌నెస్ సెంటర్ (District Yoga and AYUSH Wellness Centre) మంజూరు: బాపట్ల జిల్లా ప్రజలకు యోగా, సంప్రదాయ ఆయుష్ చికిత్సలను అందుబాటులోకి తీసుకురావడానికి ఒక జిల్లా యోగ ఆయుష్ వెల్‌నెస్ సెంటర్ మంజూరు చేయాలని అభ్యర్థించారు. ఈ రెండు విజ్ఞప్తులపై కేంద్ర మంత్రి ప్రతాప్ రావు జాదవ్ జీ సానుకూలంగా స్పందించారని, వాటి పరిశీలన, మంజూరుకు కృషి చేస్తానని హామీ ఇచ్చారని ఎంపీ కృష్ణ ప్రసాద్, తెలియజేశారు.

# 20 కిలోమీటర్ల రహదారులు: ఎమ్మెల్యే నరేంద్రవర్మరాజు

- రూ.10 కోట్ల నిధులు



బాపట్ల మేజర్ న్యూస్ బాపట్ల నియోజకవర్గంలో అందమైన రహదారులు రూపుదిద్దుకోబోతున్నాయి. పంచాయితీ రాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ ఆధ్వర్యంలో వీటి నిర్మాణానికి ప్రణాళికలు సిద్ధమయ్యాయి. సుమారు 10 కోట్ల రూపాయల నిధులు వీటి కోసం మంజూరు చేసినట్లు శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వెల్లడించారు.బాపట్ల నియోజకవర్గంలో రహదారుల అభివృద్ధికి తాను చేసిన ప్రతిపాదనలను వెంటనే ఆమోదం తెలిపి నిధులు మంజూరు చేయడం సంతోషకరంగా ఉందని అన్నారు. నిధుల మంజూరుకు సహకరించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ లకు ఎమ్మెల్యే నరేంద్ర వర్మ రాజు కృతజ్ఞతలు తెలిపారు. కర్లపాలెం మండలం నాగరాజు పాలెం రహదారికి ఒక కోటి 78 లక్షలు, పొన్నూరు- చందోలు జడవల్లిని కలిపే రహదారి నిర్మాణానికి ఒక కోటి 47 లక్షలు, రేపల్లె ఖాజీ పాలెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి కొత్తపాలెం వయా పరిశావారి పాలెం రోడ్డుకు ఒక కోటి 27 లక్షలు, తారకరామా ఎస్టీ కాలనీ నుండి కర్లపాలెం ఎం.వి.రాజుపాలెం రోడ్డుకు ఒక కోటి 43 లక్షలు, గణపవరం ఆర్ అండ్ బి రోడ్డును కలుపుతూ కర్లపాలెం దండుబాట రోడ్డుకు 99 లక్షలు, పెదగొల్లపాలెం నుండి గణపవరం వయా నక్కల వారి పాలెం రోడ్డుకు 60 లక్షలు, పెదపులుగువారి పాలెం ఆర్ అండ్ బి రోడ్డు నుండి మర్రి కట్టవ జడ్పీ రోడ్డుకు 42 లక్షలు, జాతీయ రహదారిని కలిపే కొండుభోట్లపాలెం రోడ్డుకు 11 లక్షలు, జాతీయ రహదారిని కలిపే సుబ్బారెడ్డి పాలెం రోడ్డుకు 91లక్షలు, నర్సాయపాలెం నుండి పైలబాట రోడ్డుకు 52 లక్షలు మంజూరైనట్లు బాపట్ల శాసనసభ్యులు వేగేశన నరేంద్ర వర్మ రాజు వివరించారు. మొత్తం గా బాపట్ల నియోజకవర్గంలో 20 కిలోమీటర్ల మేర రహదారులకు సుమారు 10 కోట్ల రూపాయలు మంజూరైనట్లు తెలిపారు.

## సూర్యలంక బీచ్ నిర్మాణ పనులు వేగంగా చేపట్టాలి




సూర్య ప్రతినిధి, బాపట్ల మేజర్‌న్యూస్: స్వదేశీ దర్శన్ కింద మం జూరైన ప్రాజెక్ట్ త్వరగా పూర్తి చేయాలని కలెక్టర్ ఆదేశించారు. బుధవారం జిల్లా అభివృద్ధి పనులపై వీక్షణ సమావేశం నిర్వహించారు. సూర్యలంక బీచ్ లో నిర్మాణాలు వేగంగా చేపట్టాలన్నారు. బోటింగ్ కొరకు కెనాల్ చుట్టూ చిల్ల చెట్లు తొలగింపు పూర్తి చేయకపోవడంపై ఆరా తీశారు. వాహనాలకు పార్కింగ్ సమస్య లేకుండా చూడాలన్నారు. హరిత రిసార్ట్స్ భవనం ఆధునికికీకరణ పనులు వేగంగా చేపట్టాలన్నారు. తుంగభద్ర కాలువ గట్టు బలోపేతం చేయాలన్నారు. రూ.4.58 కోట్ల నిధులతో 16 వసతి గృహాల మరమ్మతు పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. చీరాల ఏరియా ఆసుపత్రిలోని క్రిటికల్ కేర్ బ్లాక్ నిర్మాణం అత్యంత వేగంగా చేయాలన్నారు.

# రహదారులు బాగుంటే అభివృద్ధి పట్టాలపై పయనిస్తుంది: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల



జాతీయ రహదారుల నిర్మాణం బాగుంటే బాపట్ల జిల్లా అభివృద్ధి పట్టాలపై పయనిస్తుందని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. జిల్లాలో చేపట్టిన వివిధ అభివృద్ధి ప్రాజెక్టుల నిర్మాణ పనులపై కలెక్టర్ బుధవారం వీక్షణ సమావేశం నిర్వహించారు. అన్ని ప్రాంతాలకు రవాణా సౌకర్యం, రహదారులు మెరుగ్గా ఉంటే వెనువెంటనే అభివృద్ధి జరుగుతుందని కలెక్టర్ చెప్పారు. ముఖ్యంగా జాతీయ రహదారుల నిర్మాణాలతో ప్రజల ప్రయాణాలు ఎంతో సులభంగా మారుతాయన్నారు. వాడరేవు-పిడుగురాళ్ల జాతీయ రహదారి- 167 ఏ త్వరగా పూర్తిచేయాలని అధికారులను ఆదేశించారు. గుంటూరు- నిజాంపట్నం రహదారి నిర్మాణం, నిడుబ్రోలు-చందోలు ఆర్ అండ్ బి రహదారి విస్తీర్ణం పనులు త్వరగా పూర్తి చేయాలన్నారు. కర్లపాలెం-గణపవరం రహదారి పనులు ప్రతివారం పురోగతిపై నివేదిక ఇవ్వాలన్నారు. నిర్మాణాలపై సూక్ష్మ ప్రణాళికతో ముందుకు వెళ్లాలన్నారు. రేపల్లె-నిజాంపట్నం ఆర్ అండ్ బి రహదారి నిర్మాణంపై వివరాలు ఇవ్వకపోవడం ఏమిటని సంబంధిత డి ఈ ని కలెక్టర్ నిలదీశారు. అధికారులు నిర్లిప్తంగా ఉండరాదన్నారు. ఈ సమావేశంలో జిల్లా ఎస్సీ సంక్షేమ సాధికారత అధికారిని రాజదిబోరా, వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ ఎస్ విజయమ్మ, అనుబంధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## లక్ష్మీ కుటుంబాన్ని పరామర్శించిన టిడిపి మండల ఇన్‌ఛార్జి సుధాకర్

ఉలవపాడు, మేజర్‌న్యూస్: కందుకూరు నియోజకవర్గం శాసనసభ్యులు ఇంటూరి నాగేశ్వరరావు ఆదేశాల మేరకు నవంబర్ 29న జరిగిన బస్సు ప్రమాదంలో మృతి చెందిన వాయల లక్ష్మి కుటుం బాన్ని టిడిపి మండల ఇంచార్జ్ పొడపాటి సుధాకర్ బుధవారం హాజరై ఆమె చిత్రపటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పార్టీ అధ్యక్షుడు నేలటూరి ఆదాము,కరేడు క్లస్టర్ కోటంగారి బాలమురళి, కారుమంచి పెనుకొండయ్య, పామంచి పోలిశెట్టి,రామదాసు,పొడపాటి సుబ్రహ్మణ్యం, వాయల శ్రీను, చిట్టా నాగరాజు ఆత్మకూరు వెంక ట్రావు, తాతయ్య, పార్టీ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

# సీతా నాగులవరం గ్రామంలో రైతన్న మీకోసం



- రైతుల జీవితాల్లో వెలుగులు నింపటమే మాలక్ష్యం
- మార్కాపురం శాసనసభ్యులు కందులనారాయణరెడ్డి



తర్లుపాడు, మేజర్‌న్యూస్: మండలంలోని సీతా నాగులవరం గ్రామంలో శాసనసభ్యులు కందుల నారాయణరెడ్డి, సీతా నాగులవరం గ్రామంలోరైతన్న మీకోసం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ రాష్ట్రానికి వ్యవసాయవిధానాల్లో పెరటి తోటలపెంపకంపై సంబంధితఅధికారులతోము ందుగా ప్రసంగించడం ముందుగా జరిగింది. అనంతరం ఎమ్మెల్యే కందుల నారాయణరెడ్డి మాట్లాడుతూ గతంలో ఐదేళ్ల వైయస్ జగన్మోహన్‌రెడ్డి, పరిపాలనలోరాష్ట్రంఅన్ని విధాల దివాలా తీసిందన్నారు. ప్రస్తుతం రాష్ట్రానికి వస్తున్న పరిశ్ర మల యజమానులను రాష్ట్రానికి రానివ్వకుండామో కాలడ్డుతున్నారన్నారు. గత ప్రభుత్వహయాంలో జిల్లాల విభజన జరిగిందన్నారు. అన్నివిధాల అభివృద్ధిలో వెనుకబడిన పశ్చిమప్రాంతమైన మార్కాపురం, జిల్లాగా ప్రకటించడంలోవివక్షత చూపించారన్నారు. అప్పట్లో మేము ప్రతిపక్షంలోఉండి అన్ని రాజకీయ పార్టీలను, ప్రజా సంఘాలనుకలుపుకొనిజిల్లాసాధన కోసం సుమారు63 రోజులపాటు రిలే నిరాహార దీక్షలు చేయడం జరిగిందన్నారు. ఆసమయాలలో పోలీసులతో మమ్ములను దీక్షలు చేయకుండా లాటిలను ఉపయోగించి మాపై అక్రమకేసులు బనాయించి పోలీస్టేషన్లో బంధించడం జరిగిందన్నారు. అన్ని గ్రామాల్లో ప్రజలు బాగా ఆలోచించి ఏ ప్రభుత్వం ప్రజలకు ఉపయోగపడుతుంది, ఏ ప్రభుత్వం ఉపయోగపడటం లేదని గమనించాలన్నారు. నారా చంద్రబాబునాయుడు, పరిపాలవిధానాన్ని చూసి వైయస్సార్, పార్టీ వాళు ్లజీర్ణించుకోలేక కోటిసంతకాల సేకరణ అనే నినాదంతో మెడికల్ కాలేజీలపై గ్రామగ్రా మాన తప్పట్లతో మేళతాళాలతో ఊరేగుతున్నా రన్నారు. అలాంటి వారికిమీరేతగిన బుద్ధి చెప్పాలని కోరారు. కూటమి ప్రభుత్వంపై ఆదరాభిమానాలు ఎల్లవేళలా ఉన్నట్లయితే రాష్ట్రం సస్యశ్యామలంగా అభివృద్ధి చెందుతు ందని ఆశాభావం వ్యక్తంచేశారు. ప్రస్తుతం రైతుసోదరులందరూ రసాయనక ఎరువులు ఎక్కువగా వాడటం మూలాన భూమితోపాటు, మన ఆరోగ్యాలు కూడాచెడి పోయి అనారోగ్యానికి గురవుతున్నారు. పూర్వం వ్యవసాయదారులు ఎలా పంటలకు ప్రకృతి విలువలతో కూడినఎరువులను ఉపయోగిస్తున్నారో వాటిని వాడి ఆదాయంతో పాటు మన ఆరోగ్యాలు కాపాడుకోవాలి అన్నారు. సీజన్లో పండించే పంటలకు గిట్టుబాటు ధరలుకలిగేవిధంగా ప్రభుత్వం కలిగిస్తుందిఅన్నారు. కార్యక్రమంలో సహాయ వ్యవసాయ సంచాలకులు బాలాజీ నాయక్, మండల వ్యవసాయ అధికారి జోష్ణ దేవి, మండల టిడిపి సీనియర్,నాయకులు కంచర్ల కాశయ్య, మాజీ మండల ఎంపీపీ పులివెందుల ఏసుదాసు, పుచ్చనోతుల గోపినాథ్ చౌదరి, సోమయ్య, జాన్, మండల నాయకులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

# వైకాపా అధికారంలో అభివృద్ధి చేయకుండా ఇప్పుడు విమర్శలా

## ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్ర



కనిగిరి, మేజర్‌న్యూస్: ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పోరాడేవారినే నిజమైన నాయకులు సమస్యల కోసం నోరు తెరవని వారు. కేవలం పదవికోసం ఉన్నవారే అని అర్థం అవుతోంది. ఇలాంటి ఫేక్ డ్రామాలు ప్రజలు గమని స్తున్నారు. తెలుసుకుంటున్నారు. అర్ధం చేసుకుంటు న్నారు. స్థానిక అమరావతి గ్రౌండ్‌లో ఎమ్మెల్యే విలేఖర్ల సమావేశం నిర్వహించారు. కనిగిరి నియో జకవర్గంలో ప్రజలకు అవసరమైన సమస్యలపై అప్పుడు అధికారంలో ఉండగా ఒక్కసారైనా ఎందుకు పోరాడలేదు? ఎందుకు ప్రశ్నించలేదు? ఎందుకు ఉద్యమించలేదు? ఎందుకు సంతకాల సేకరణ చేయలేదు?ట్రిపుల్ ఐటీ కోసం ఎప్పుడైనా ఈ నాయకులు పోరాడారా? అది ఎందుకు సాధించలేకపోయారు? ఒక్క ప్రశ్నైనా వేశారా? వలసలు అధికంగా ఉన్న మన కనిగిరికి పారిశ్రామికాభివృద్ధి తీసుకురాగల నిమ్జ్ ప్రాజెక్టు ఎందుకు గాలికి పోయింది? అది ఎందుకు నిలబెట్టుకోలేకపోయారు? అప్పుడు ఎందుకు నోరు మెదపలేదు,ప్రజలు ప్రతిరోజూ ఇబ్బంది పడుతూ ప్రయాణం చేస్తున్న ఓవి రోడ్డు కోసం ఎందుకు వెనుకంజ వేసారు. ఆరోజు అధికారంలో ఉండగా ఎందుకు కృషి చేయలేదు? ఎందుకు ఒక్కరోజైనా ప్రజలతో నిలబడలేదు?ఎన్నో సంవత్సరాల కల అయిన నడికుడి రైలు మార్గం కోసం ఎప్పుడైనా అడిగారా? ఆదిశగా ఎప్పుడు అయినా అధికారుల తో గాని మంత్రులతో గాని సమావేశం అయ్యారా? కనిగిరి అభివృద్ధి కోసం పాటు పడ్డారా? దాని కోసం కనీసం డిమాండ్ చేసిన చరిత్ర ఉందా కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి అభివృద్ధి పక్కన పెట్టి, ఒంగోలు వెళ్లి చిన్న చిన్న ఆపరేషన్లు మరియు కుటుంబ నియంత్రణ ఆపరేషన్లు చేయించాల్సి వస్తున్న ప్రజల ఇబ్బందులు ఎప్పుడైనా వీరి కంటపడ్డాయా? ఎందుకు పట్టించుకోలేదు? ప్రజల యోగ క్షేమాలు అంటే లెక్క లేదా? మౌలిక వసతుల్లేని హాస్టళ్లలో చదువుకుంటున్న విద్యార్థులు పడుతున్న ఇబ్బందులు ఎప్పుడైనా చూశారా? బిసి హాస్టళ్ల కోసం ఎందుకు మాట్లాడలేదు? విద్యార్థుల భవిష్యత్తు కోసం ఎందుకు ఒక్క అడుగు ముందుకు వేయలేదు? నీటి కోసం ట్యాంకర్ ఎప్పుడు వస్తుందా అని ఇళ్ల ముందర డ్రమ్ములు పెట్టుకుని ఎదురుచూసిన ప్రజల నీళ్ల కష్టాలు, బాధలు చూసి కూడా ఇంటి ఇంటికీ కుళాయి పథకం పూర్తి చేస్తామని పైలాన్ వేసి వదిలేసినందుకు ఎప్పుడైనా పోరాడారా? ఆగిపోయిన బైపాస్ రోడ్డు గురుంచి ఏనాడైనా అడుగు వేశారా? వెలిగొండ ప్రాజెక్ట్ పై బూటకపు మాటలు చెప్పిన రోజు ఎందుకు ప్రశ్నించలేదు? ప్రయాణం అంటే నరకయాతనగా మారిన రోడ్లను చూసి కూడా తట్ట మట్టి వేయించ లేకపోయిన పరిస్థితి ... ఇదేనా మీ నాయకత్వం? మోడల్ స్కూల్ విద్యార్థులు స్కూల్‌కు వెళ్లాలంటే నరక యాతన పడుతున్నామని వేడుకున్నా కూడా వారిపై కనికరం చూపని ఆరోజు ఎందుకు సంతకాల సేకరణ చేపట్టలేదు? అప్పుడు అధికారంలో ఉండి కూడా ప్రజల సమస్యలను చూడలేని వారు... ఇప్పుడు కోటి సంతకాల సేకరణ చడపట్టడం విడ్డూరం?అప్పుడు ప్రజలు బాధల్లో ఉన్నప్పుడు ఎక్కడికి పోయారు? ఎందుకు నిశ్శబ్దంగా ఉన్నారు? ఇప్పుడేమిటి ఈ అకస్మాత్తు ప్రేమ? ఈ నటన? ఫేక్ ప్రచారం ఈ సమావేశంలో పట్టణ టిడిపి అధ్యక్షులు షేక్ ఫిరోజ్, యువత అధ్యక్షులు అచ్చాల రవి, పార్లమెంట్ అధికార ప్రతినిధి తమ్మనేని వెంకటరెడ్డి, ముస్లిం మైనారిటీ అధ్యక్షులు షేక్ అహ్మద్, ఆంజినాయుడు, సానికొమ్ము తిరుపతిరెడ్డి ,దొడ్డా వెంకట సుబ్బారెడ్డి ,పిచ్చాల శ్రీనివాసులు రెడ్డి ,నంబుల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించాలి

## వీడియో కాన్ఫరెన్స్‌లో కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగ కార్యదర్శి రచనాసింగ్



ఒంగోలు, మేజర్‌న్యూస్ : కేంద్ర ప్రభుత్వ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించి వాటి ప్రయోజనాలు పూర్తి స్థాయిలో అందేలా చూడాలని కేంద్ర పరిపాలన సంస్కరణలు, ప్రజా ఫిర్యాదుల విభాగ కార్యదర్శి రచనా సింగ్ చెప్పారు. ఈక్రమంలో ఎదురయ్యే ఫిర్యాదులను పూర్తి స్థాయిలో పరిష్కరించాలని అన్నారు. బుధవారం ఢిల్లీ నుండి నిర్వహించిన వీడియా కాన్ఫరెన్స్‌లో కలెక్టర్ పి. రాజాబాబు, ఎన్ఐసి డిఐఓ రవి పాల్గొన్నారు. ఈసందర్భంగా రచనాసింగ్ మాట్లాడుతూ సుపరిపాలన వారోత్సవాల్లో భాగంగా ఈనెల 19వ తేదీ నుండి 25వ తేదీ వరకు నిర్వహించే 'ప్రశాసన్ గాఓం కీ వోరే' కార్యక్రమంలో ఈ దిశగా ప్రత్యేక దృష్టి పెట్టాలని చెప్పారు. కేంద్ర పథ కాలను అమలు చేయడంతో పాటు ఇతరులకు మార్గదర్శకంగా స్ఫూర్తిదాయ కంగా ఉండేలా జిల్లా స్థాయిలో చేపట్టే వినూత్న అభివృద్ధి కార్యక్రమాలను కూడా సంబంధిత కేంద్ర ప్రభుత్వ వెబ్ సైట్‌లో అప్లోడ్ చేయాలన్నారు.

# పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదు

## గిరిజన బాలుర హాస్టల్‌ను తనిఖీ చేసిన డిఆర్వో ఓబులేసు





ఒంగోలు, మేజర్‌న్యూస్ : పారిశుద్ధ్య నిర్వహణలో నిర్లక్ష్యం తగదని జిల్లా రెవెన్యూ అధికారి బి.చిన ఓబులేసు స్పష్టం చేశారు. జిల్లా గిరిజన సంక్షేమ అధికారి వరలక్ష్మితో కలిసి ఒంగోలు నగరంలోని గిరిజన బాలుర హాస్టల్‌ను బుధవారం సాయంత్రం ఆయన తనిఖీ చేశారు. హాస్టల్ లోని వసతులను పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు. స్నానాలకు సకాలంలో నీళ్లు రావడంలేదని, వర్షం పడినప్పుడు స్లాబ్ లో నుంచి నీళ్లు కారుతున్నాయని, పారిశుద్ధ్యం సరిగా ఉండటం లేదని విద్యార్థులు ఈ సందర్భంగా డిఆర్ఓ దృష్టికి తీసుకువచ్చారు. దీనిపై ఆయన స్పందిస్తూ విద్యార్థులకు అసౌకర్యం కలగకుండా చర్యలు తీసుకోవాలని నిర్వాహకులకు చెప్పారు. దీనికి ముందుగా రిమ్స్ ఆసుపత్రిలో పారిశుద్ధ్య నిర్వహణ తీరును డిఆర్ఓ పరిశీలించారు. గతవారంతో పోలిస్తే పారిశుద్ధ్యం గణనీయంగా మెరుగుపరటాన్ని ఆయన గమనించారు. రోగులు సైతం సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా డిఆర్ఓ వెంట డిఎంహెచ్వో వెంకటేశ్వర్లు, ఆసుపత్రి సూపరింటెండెంట్ మాణిక్యరావు, ఇతర అధికారులు ఉన్నారు.

# మధ్యాహ్న భోజన పథకం మెనూ కచ్చితంగా అమలు చేయాలి: కలెక్టర్





చీమకుర్తి, మేజర్‌న్యూస్: రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూ ను కచితంగా అమలు చేయాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, అధికారులను ఆదేశించారు. బుధవారం చీమకుర్తిలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలను జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, శాసన సభ్యులు బిఎన్.విజయకుమార్‌తో కలసి ఆకస్మికంగా సందర్శించి, మధ్యాహ్నం భోజనం నిర్వహిస్తున్న తీరును పరిశీలించారు. ఈ సందర్భంగా విద్యార్థులతో కలిసి కలెక్టర్ సహ పంక్తి భోజనం చేశారు. మధ్యాహ్నం భోజనం అమలు పై కలెక్టర్ సంతృప్తిని వ్యక్తం చేస్తూ, ప్రతిరోజు ఇలాగే ఉంటుందా, మెనూ ప్రకారం భోజనం పెడుతు న్నారా, భోజనం ఎలా వుందని విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. భోజనం బాగా వుందని విద్యార్థులు జిల్లా కలెక్టర్‌కు తెలిపారు. రాష్ట్ర ప్రభుత్వం నిర్దేశించిన విధంగా మధ్యాహ్నం భోజనం పథకం మెనూను కచితంగా అమలు చేయాలని, నాణ్యతతో భోజనం విద్యార్థులకు అందించాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఎస్.డి.సి విజయజ్యోతి, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, స్థానికి రెవెన్యూ, విద్యాశాఖాధి కారులు తదితరులు పాల్గొన్నారు.

# మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత

## 5కె రన్‌లో ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: 77వ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా మండ లంలో ఏర్పాటు చేసిన 5కె రన్ - 2025ను ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ వద్దకు చేరు కొని, మానవహారం నిర్వహించారు. మానవ హక్కుల ప్లేకార్డ్స్ ప్రదర్శించి, 'మానవ హక్కుల ప్రతిజ్ఞ చేశారు. నేను మానవ హక్కుల ప్రాముఖ్యతను గుర్తించి, అందరి జీవితం, స్వేచ్ఛ, సమానత్వం, మర్యాదను రక్షించడానికి నా సామర్థ్యం ప్రకారం కృషి చేస్తాను. వివక్ష, అత్యాచారాలు, అన్యాయాలను వ్యతిరేకిస్తూ, ప్రతి మనిషిని గౌరవిస్తూ, సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన సూత్రాలను పాటిస్తాను. అంటూ ప్రతిజ్ఞ చేసారు. తదనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో 5కె రన్ విజేతలకు వివిధ కేటగిరిల క్రింద 12 మందికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. ప్రవీణ్ కుమార్, ఎంఇఓ రమణయ్య, డిప్యూటీ ఎం పీడిఓ, ఎస్.ఆశాజ్యోతి, ఏఓయుఎండి. మూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ల. మనోజ్ కుమార్, కిషోర్ బాబు మండల ఎస్సి సెల్ తెలగతోటి జాన్సన్, ప్రధాన ఉపాధ్యాయులు మందా కుమారి, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయం సిబ్బంది, వైద్యా ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# బాధ్యతగా సమస్యలు పరిష్కరించాలి: ఎంపిపి



కొమరోలు, మేజర్‌న్యూస్: ప్రజల సమస్యలను అధికారులు బాధ్యతగా తీసుకొని పరిష్కరించాలని ఎంపీపీ కామూరి అమూల్య బుధవారం నాడు నిర్వహించిన మండల సర్వసభ్య సమావేశంలో తెలియజేశారు. మండల పరిషత్ సర్వసభ్య సమావేశాన్ని ఎంపీపీ అధ్యక్షతన స్థానిక ఎంపీడీవో సానికొమ్ము సత్యం శాఖల వారీగా సమీక్షించడం జరిగింది. సమావేశంలో మండల సమస్యల గురించి స్థానిక ఎంపీపీ మాట్లాడుతూ 65 ఏళ్లు దాటిన వారికి సంబంధిత డీలర్లు రేషన్ సరుకులను ఇంటింటికీ ఇవ్వడం లేదన్నారు. మండలంలో బాల్యవివాహాలు అధికంగా జరుగుతున్న ఐసిడిఎస్ అధికారులు పట్టించుకోవడం లేదుబాల్య వివాహాలు జరగకుండా తల్లిదండ్రులకు, మహిళా పోలీసులు, స్త్రీ శిశు సంక్షేమ శాఖ అధికారులు, సిబ్బంది అవగాహన కల్పించాలన్నారు.ప్రభుత్వ పాఠశాలల్లో మెనూ ప్రకారం నాణ్యమైన మధ్యాహ్న భోజనం పెట్టడం లేదురాజుపాలెం కస్తూరిబా గాంధీ బాలిక విద్యాలయంలో మరుగుదొడ్లు సరిగా లేవుమండలంలోని సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు సరైన సదుపాయాలు, నాణ్యమైన భోజనాన్ని అందించడం లేదని తెలియచేశారు. కంభం నుండి పోరు మామిళ్ళకు సెటిల్ సర్వీస్ బస్సులను ఏర్పాటు చేయాలన్నారు. కొమరోలులో ట్రాఫిక్ సమస్య ఎక్కువ అవుతుంది ఆర్ అండ్ బి అధికారులు రోడ్డుకు ఇరువైపుల మార్జిన్లను చూపించాలని ప్రతినిధులు కోరారు. కావున అధికారులు సమస్యలను బాధ్యతగా తీసుకొని పరిష్కరించాలని ఎంపీపీ తెలిపారు.కార్యక్రమంలో ఎంపీటీసీలు, సర్పంచులు, అన్ని శాఖల మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు, వీఆర్వోలు సిబ్బంది పాల్గొన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల





# మైనింగ్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలి: కలెక్టర్

**గత ఏడాది ప్రభుత్వానికి రూ.180 కోట్లు ఆదాయం, ఈ ఏడాది రూ.220 కోట్లు లక్ష్యం**

**మైనింగ్ వ్యర్థాల డంప్ కోసం ప్రత్యేక స్థలాన్ని గుర్తిస్తున్నాం**

**ప్రభుత్వానికి ఆదాయం పెంచేలా ఉండాలి: ఎమ్మెల్యే బిఎన్**


చీమకుర్తి, మేజరన్యూస్: మైనింగ్ కార్యకలాపాలతో పాటు వచ్చే వ్యర్థాల నిర్వహణపై యజమానులు దృష్టి సారించడంతో పాటు మైనింగ్ కార్మికుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ద తీసుకోవాలని జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు పేర్కొన్నారు. బుధవారం చీమకుర్తిలోని గ్రానైట్ క్వారీని కలెక్టర్, ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్‌తో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా మైనింగ్ అధికారులు క్వారీలో గ్రానైట్ రాళ్లు వెలికితీసే విధానం వివరించారు. అనంతరం జిల్లా కలెక్టర్ క్రిష్ణసాయి గ్రానైట్ కంపెనీని సందర్శించి గ్రానైట్ కటింగ్, పాలీష్ విధానాన్ని పరిశీలించారు. జిల్లా కలెక్టర్ మీడియాతో మాట్లాడుతూ మైనింగ్ కార్యకలాపాల ద్వారా గత ఏడాది 180 కోట్లు ప్రభుత్వానికి ఆదాయం రాగా, ఈ ఏడాది 220 కోట్లు లక్ష్యంగా నిర్దేశించుకున్నట్టు తెలిపారు. జిల్లాలో మైనింగ్ కార్యకలాపాల ద్వారా ఆదాయం పెరిగేలా చర్యలు తీసుకుంటున్నట్లు చెప్పారు. ఈ క్రమంలో యజమానులకు ఎలాంటి సమస్యలు ఎదురైనా వాటిని పరిష్కరించేందుకు జిల్లా యంత్రాంగం ఎల్లప్పుడూ ముందుంటుందన్నారు. మైనింగ్ కార్యకలాపాలతో పాటు వచ్చే వ్యర్థాల నిర్వహణపైనా యజమానులు అంతే స్థాయిలో దృష్టి సారించాలని చెప్పారు. తద్వారా వాయు కాలుష్యాన్ని తగ్గించవచ్చు అన్నారు. ఈ దిశగా ప్రోటోకాల్ పాటించాలని కలెక్టర్ స్పష్టం చేశారు. మైనింగ్ వ్యర్థాలను డంపు చేసేందుకు ప్రత్యేక స్థలాన్ని కూడా అధికార యంత్రాంగం గుర్తిస్తున్నట్లు తెలిపారు. మైనింగ్ కార్మికుల ఆరోగ్యంపై కూడా దృష్టి సారించాలని చెప్పారు. ప్రభుత్వ యంత్రాంగం కూడా అవసరమైన ఆరోగ్య శిబిరాలు నిర్వహిస్తుందన్నారు. ఎమ్మెల్యే బిఎన్ విజయకుమార్ మాట్లాడుతూ ప్రజలకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా మైనింగ్ ద్వారా ప్రభుత్వానికి ఆదాయం పెంచేలా కార్యకలాపాలు ఉండాలన్నారు. డిఎంఎఫ్ నిధులతో ప్రజల అవసరాలు తీర్చడంపైనా దృష్టి పెట్టామన్నారు. మైన్స్ యజమానులకు అవసరమైన సహాయాన్ని ప్రభుత్వం వైపు నుంచి అందించేలా ప్రతినెలా క్షేత్రస్థాయి పర్యటనలు చేస్తామన్నారు. జిల్లా కలెక్టర్ వెంట ఎస్.డి.సి విజయజ్యోతి, ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, మైనింగ్ డిడి రాజశేఖర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి డాక్టర్ వెంకటేశ్వరరావు, తహసీల్దార్ ఆర్. బ్రహమ్మయ్య, అధికారులు పాల్గొన్నారు.





# తుపానులో మీ కష్టం వెలకట్టలేనిది

**మొదటి పేజీ తరువాయి** కార్మికులను బుధవారం స్థానిక బాలాజీ తిరుపతిరావు కళ్యాణ మండపంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మె ల్యే ఘనంగా సన్మానించి, ప్రశంసాపత్రాలు అంద జేశారు. కార్మికుల కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందజేశారు. కార్యక్రమానికి కార్పొరేషన్ కమిషనర్ కె.వెంకటేశ్వరరావు అధ్యక్షత వహిం చారు. ఎమ్మెల్యే దామచర్ల జనార్ధన్‌రావు మాట్లాడు తూ నగర ప్రజలు ఆరోగ్యం ఉండటం కోసం పారిశుద్ధ్య కార్మికులు వారి ఆరోగ్యాలను పణంగా పెట్టి పని చేస్తున్నారని వివరించారు. అలాంటి కార్మికులకు తాను అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. సొంతిల్లు లేని పారిశుధ్య కార్మికులను గుర్తించి వారికి ఇళ్ల పట్టాలిస్తామని, హౌసింగ్‌లో వారికి ఇల్లు కట్టించి ఇస్తామని హామీ ఇచ్చారు. కార్మికులందరూ ఒకేచోట ఉండేలా లేఅవుట్ ఏర్పాటు చేసి వారికి కావాల్సిన సౌకర్యాలు కల్పిస్తామన్నారు. ప్రతి




మూడు నెలలకోసారి కార్మి కులకు మెడికల్ క్యాంపులు ఏర్పాటు చేస్తామని చెప్పారు. వారికి కావాల్సిన ఆరోగ్య పరీక్షలన్నీ మెడి కల్ క్యాంపుల ద్వారా నిర్వహిస్తామని చెప్పారు. జనవరి తరువాత ప్రతి కార్మికుడికి గుర్తింపు కార్డులు ఇస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గంగాడ సుజాత, ఒడా చైర్మన్ షేక్ రియాజ్, డిప్యూటీ మేయర్ వేమూరి బుజ్జి, కమిషనర్ కె.వెంకటేశ్వరరావు, ఇంజినీర్ కె ఏస య్య, అసిస్టెంట్ కమిషనర్ రాంభూపాల్ రెడ్డి,హెల్త్ ఆఫీసర్ వైష్ణవి, శానిటరీ సూపర్‌వైజర్ ఎన్ పిచ్చ య్య, ఇన్‌స్పెక్టర్ షేక్ బాబ్జీ, కార్పొరేటర్లు, నాయకులు పాల్గొన్నారు.



ఢిల్లీలోని పార్లమెంట్ భవన్‌లో కమిటీ హాలులో గృహ, వ్యవహారాల కమిటీ ఛైర్మన్, ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి అధ్యక్షతన 'పట్టణ తాగు నీటిపై ప్రత్యేక ప్రాధాన్యతతో అటల్ మిషన్ ఫర్ రిజువనేషన్ అండ్ అర్బన్ ట్రాన్స్ఫర్మేషన్' అనే అంశంపై ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న కమిటీ సభ్యులు, ప్రతినిధులు

# జగన్.. ప్రజలు నిన్ను క్షమించరు

**కోటి సంతకాల పేరుతో కొత్త డ్రామా**

**ఐదేళ్లు రాష్ట్రానికి, జిల్లాకు ఏం చేశారో చెప్పాలి**

**కనిగిరి, పశ్చిమ ప్రాంత అభివృద్ధి శూన్యం**

**సీఎం చంద్రబాబు సారథ్యంలో రాష్ట్రం ప్రగతి పథం**

**ప్రైవేట్ పరంతోనే ప్రభుత్వ వైద్యకళాశాలల అభివృద్ధి**

**మీడియాతో ఎమ్మెల్యే డాక్టర్ ఉగ్రనరసింహారెడ్డి**



కనిగిరి, మేజర్‌న్యూస్ : ఎన్ని డ్రామాలు వేసినా జగన్‌ను ప్రజలు నమ్మే ప్రసక్తే లేదని స్థానిక శాసన సభ్యులు డాక్టర్ ఉగ్ర నరసింహారెడ్డి స్పష్టం చేశారు. ప్రజల కోసం, ప్రజా సంక్షేమం కోసం, అభివృద్ధి కోసం పోరాడేవాడే నిజమైన ప్రజా నాయకునిగా నిలిచిపోతారని అన్నారు. ప్రజల సమస్యల కోసం నోరు తెరవని వారు కేవలం పదవి కోసం ఉన్నవారే అని అర్థం అవుతోంది. ఇలాంటి ఫేక్ డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారు. ప్రజలకు కూడా అన్ని విషయాలు అర్దం అవుతున్నాయి. కనిగిరి నియోజకవర్గంలో ప్రజలకు అవసరమైన సమస్యలపై అప్పుడు అధికారంలో ఉండగా ఒక్కసారైనా ఎందుకు పోరాడలేదు.. ఎందుకు ప్రశ్నించలేదు.. ఎందుకు ఉద్యమించలేదు.. ఇప్పుడు ఎందుకు సంతకాల సేకరణ చేపడుతున్నారో అర్థం కాని ప్రశ్నగా ప్రజలకు మారింది. ట్రిపుల్ ఐటి కోసం ఎప్పుడైనా ఈ నాయకులు పోరాడారా... అది ఎందుకు సాధించలేకపోయారని సూటిగా అడిగారు. వలసలు అధికంగా ఉన్న కనిగిరికి పారిశ్రామికాభివృద్ధి తీసుకురాగల నిమ్జ్ ప్రాజెక్టు ఎందుకు గాలికొదిలేశారు. మాట తప్పడం జగన్ నైజం అని దుయ్యబట్టారు. ప్రజలు ప్రతిరోజూ ఇబ్బంది పడుతూ ప్రయాణం చేస్తున్న వోవి రోడ్డు కోసం ఎందుకు వెనుకంజ వేశారు. ఆరోజు అధికారంలో ఉండగా ఎందుకు కృషి చేయలేదు, ఎందుకు ఒక్కరోజైనా ప్రజలతో నిలబడలేదు. ఎన్నో సంవత్సరాల కల అయిన నడికుడి రైలుమార్గం కోసం ఎప్పుడైనా అడిగారా ఆ దిశగా ఎప్పుడైయినా అధికారులతో గాని మంత్రులతో గాని సమావేశం అయిన దాఖలాలు లేవు. కనిగిరి అభివృద్ధి కోసం ఏం చేశారో ప్రజలకు చెప్పాలని ప్రశ్నించారు. ఆగిపోయిన బైపాస్ రోడ్డు గురుంచి ఏనాడైనా పట్టించుకున్న పరిస్థితి లేదు. వెలిగొండ ప్రాజెక్ట్‌పై బూటకపు మాటలు చెప్పి పశ్చిమ ప్రాంత ప్రజలకు నమ్మించి మోసం చేశారు. మోడల్ స్కూల్ విద్యార్థులు స్కూల్‌కు వెళ్లాలంటే నరక యాతన పడుతున్నామని వేడుకున్నా కూడా వారిపై కనికరం చూపని ఆరోజు ఎందుకు సంతకాల సేకరణ చేపట్టలేదని ధ్వజమెత్తారు. కోటి సంతకాల సేకరణ పేరుతో చేసే డ్రామాలను ప్రజలు గమనిస్తున్నారని, సరైన సమయంలో మళ్లీ వైసిపికి తగిన బుద్ధి చెప్పడం ఖాయమని హెచ్చరించారు.

# ప్రకృతి వ్యవసాయంతో రైతులకు ప్రయోజనం: కలెక్టర్

సూర్యప్రతినిధి, బాపట్ల

వరి నూతన వంగడాల ఉత్పత్తి అభినందనీయమని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ అన్నారు. బాపట్లలోని వ్యవసాయ పరిశోధన స్థానం ను కలెక్టర్ బుధవారం పరిశీలించారు. వరి పరిశోధన కేంద్రంలో పరిశోధన ప్రక్రియపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. 14 రకాల వరి వంగడాలు ఇక్కడ నుంచే ఉత్పత్తి చేయడం అభినందనీయమన్నారు. ల్యాబ్ లో జరుగుతున్న కీటక శాస్త్ర పరిశోధన, ఎరువుల వాడకంపై పరీక్షలను పరిశీలించారు. ఇప్పటివరకు వారి పరిశోధన కేంద్రం నుంచి 14 రకాల వరి



వంగడాలను ఉత్పత్తి చేసినట్లు పరిశోధన కేంద్రం ప్రధాన శాస్త్రవేత్త, అధిపతి డాక్టర్ కృష్ణవేణి కలెక్టర్ కు వివరించారు. వివిధ రకాల వరి విత్తనాలను ఇక్కడి నుంచి పరిశోధించి ఉత్పత్తి చేస్తున్నామని తెలిపారు. నల్ల వరి, ఎర్ర వరి పంట రకాలను ఇక్కడే ఉత్పత్తి చేశామని కలెక్టర్ దృష్టికి తెచ్చారు. గతంలో జరిగిన పరిశోధన వివరాలపై ఆరా తీశారు. ల్యాబ్ జరుగుతున్న పరీక్షలను పరిశీలించారు. క్షేత్రంలో వరి వంగడాలను ఆయన పరిశీలించారు. ప్రకృతి వ్యవసాయంతో రైతులకు, ప్రజలకు ఎలాంటి ప్రయోజనాలు కలుగుతున్నాయి అనే అంశాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు.



## కిమ్స్ హాస్పిటల్ ఉచిత వైద్య శిబిరం

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం మండలం పల్లెపాలెం గ్రామంలోని రైతు సేవా కేంద్రంలో కిమ్స్ హాస్పిటల్ ఒంగోలు వారు సర్పంచ్ సైకం మణి, కార్యదర్శి రాజా మోహన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. కంటి, ఈసీజీ, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించి 220 మందికి సేవలు అందించారు. రోగనిర్ధారణైన 42 మందికి ఆరోగ్యశ్రీ, ఈఎస్ఐ, ఈహెచ్ఎస్, ఈసిహెచ్ఎస్ తదితర కార్డుల ద్వారా ఉచిత ఆపరేషన్లు చేస్తామని మార్కెటింగ్ ఎగ్జిక్యూటివ్ షేక్ రఫీ తెలిపారు. డా. రామాంజనేయులు, ఆప్టొమెట్రిస్టు స్వాతి పాల్గొన్నారు.




## నో డ్రగ్స్ నో టెన్షన్ ఇదే మీ సక్సెస్ మంత్రం

పిట్టలవానిపాలెం, మేజర్‌న్యూస్: ప్రజల భద్రత, శాంతి భద్రతల పరిరక్షణలో భాగంగా చందోలు గ్రామంలో చందోలు పోలీస్ స్టేషన్ ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ ప్రముఖ సూచనలు చేశారు. యువత ఏ విధంగానైన డ్రగ్స్, మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటివలన శారీరక మానసిక ఆరోగ్యంలో తీవ్ర నష్టం కలుగుతుందని ఆయన హెచ్చరించారు. సైబర్ నేరాలు పెరుగుతున్న దృష్ట్యా ప్రతి ఒక్కరు ఇంటర్నెట్ వినియోగంలో జాగ్రత్తగా ఉండి, అనుమానాస్పద లింకులు క్లిక్ చేయకూడదని సూచించారు. సమాజ అభివృద్ధికి భాగస్వాములు కావాలని ఎస్ఐ మర్రి వెంకట శివకుమార్ కోరారు.



## గంగమ్మ జాతరలో అప్పిశెట్టి

గిద్దలూరు, మేజర్‌న్యూస్: శ్రీకాళహస్తి పట్టణంలో బుధవారం భక్తి వైభవంగా నిర్వహించిన గంగమ్మ జాతరలో రాష్ట్ర వ్యాప్తంగా భక్తులు భారీగా పాల్గొన్నారు. ఈ జాతర సందర్భంగా రాష్ట్ర ఉపాధ్యక్షులు ఆహ్వానం మేరకు ప్రకాశం జిల్లా గిద్దలూరు బిజెపి పట్టణ అధ్యక్షులు అప్పిశెట్టి ఉదయ్ శంకర్ పాల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. జాతరలో రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, టిడిపి సీనియర్ నాయకులు పాటకం వెంకటేష్‌లు ఉదయ్‌శంకర్‌తో కలసి అమ్మవారిని దర్శించుకున్నారు. రాష్ట్ర బిజెపి ఉపాధ్యక్షులు కోలా ఆనంద్, జాతర ప్రాంగణంలో వేలాది మంది భక్తు లు, స్థానికులకు కోలా ఆనంద్ విందు భోజనాలు ఏర్పాట్లు చేశారు.

## లక్ష్యానికి మించి సంతకాల సేకరణ: కదిరి

కనిగిరి, మేజర్‌న్యూస్: సియం చంద్రబాబు ప్రభుత్వ నిర్ణయాలను నిరసిస్తూ వైసిపి చేపట్టిన సంతకాల సేకరణకు కనిగిరి నియోజకవర్గంలో మంచి స్పందన లభించిందని కనిగిరి మాజీ ఎమ్మెల్యే కదిరి బాబురావు అన్నారు. బుధవారం కనిగిరి ఇన్‌చార్జి దద్దాల నారాయణ ఆధ్వర్యంలో భారీ ర్యాలీ నిర్వహించి ఒంగోలు రోడ్డులోని మాజీ సియం డా.వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాల వేసి ఘనంగా నివాళు లర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైసిపి చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమానికి కనిగిరి నియోజకవర్గం లోని అన్ని వర్గాల ప్రజల మద్దతు లభించిందని వైద్యకళాశాలను ప్రభుత్వమే నిర్వహించాలంటూ విద్యావంతులు, విద్యార్థులు, యువత, పెద్ద ఎత్తున సంతకాల సేకరణ చేశారని తెలిపారు. అదే విధంగా ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు తన హయాంలో ఒక్క మెడికల్ కళాశాల కూడా ఏర్పాటు చేయకపోగా వైసిపి ప్రభుత్వ హయాంలో 17 మెడికల్ కళాశాలలను



ఏర్పాటు చేస్తే వాటిని ప్రైవేట్ పరం చేయడం సిగ్గుచేటు అని కదిరి బాబురావు విమర్శించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ పులి శాంతి, పిడిసిసి బ్యాంక్ చైర్మన్, మాజీ చైర్మన్ వైయం ప్రసాద్‌రెడ్డి, మున్సిపాలిటీ వింగ్ అధ్యక్షులు ఎస్‌వి గోవర్ధన్ రెడ్డి, కౌన్సిలర్లు తమ్మనేని సుజాత, రామనబోయిన ప్రశాంతి శ్రీనివాస్, నాయకులు షేక్ ఫయాజ్, షేక్ రహీమ్, చిల్లా సాయి, దాదిరెడ్డి మాల కొండారెడ్డి, పలుకూరి భాస్కర్, ముత్యాల ప్రతాప్, మునగల వెంకట నారాయణరెడ్డి, డా.కృష్ణారెడ్డి, డా.రసూల్ తదితరులు పాల్గొన్నారు.

## స్కాలర్‌షిప్‌లు సాధించిన సెయింట్ ఆన్స్ విద్యార్థులు

వేటపాలెం,మేజర్‌న్యూస్: సెయింట్ ఆన్స్ కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్ అండ్ టెక్నాలజీలో చదువుతున్న ముగ్గురు తొలి సంవత్సరం విద్యార్థులు ఎల్ఐసి వారి జాతీయస్థాయి ఉపకార వేతనాలను కైవసం చేసుకున్నారు. ఈ



విషయాన్ని కళాశాల కార్యదర్శి వనమా రామకృష్ణారావు, కరస్పాండెంట్ ఎస్. లక్ష్మణరావు, ప్రిన్సిపాల్ డాక్టర్ కె. జగదీష్ బాబు తెలిపారు.లైఫ్ ఇన్సూరెన్స్ కార్పోరేషన్ ప్రకటించిన జాతీయస్థాయి స్కాలర్‌షిప్‌లో భాగంగా, సీఎస్ఈ విభాగానికి చెందిన టి. దాక్షిణ్య, ఈసీఈ విభాగం విద్యార్థినులు ఆర్. గీతామాధురి, వి. పావని ప్రియాలు ఎంపికయ్యారు. ఈ ఉపకార వేతనం కింద విద్యార్థులకు నాలుగేళ్లపాటు సంవత్సరానికి రూ.30,000 చొప్పున ఎల్ఐసి అందజేయనుంది. ఈ సందర్భంగా కళాశాలలో ఏర్పాటు చేసిన అభినందన సభలో ఫస్ట్ ఇయర్ ఇన్‌చార్జ్ వై. అమరనాథ్ బాబు, సీఎస్ఈ విభాగాధిపతి డాక్టర్ పి. హరిణి, ఈసీఈ విభాగాధిపతి డాక్టర్ రాజేంద్ర ప్రసాద్, అడ్మినిస్ట్రేషన్ మేనేజర్ ఆర్. రమణమూర్తి, డైరెక్టర్ (అక్రిడిటేషన్స్) డాక్టర్ సి. సుబ్బారావు, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.విజేత విద్యార్థినులకు కళాశాల తరపున అభినందనలు తెలియజేశారు.

## స్వర్గీయ అడుసుమల్లి ప్రభాకరరావు చిత్రపటం ఆవిష్కరణ

రేపల్లె, మేజర్‌న్యూస్:న్యాయవాది వృత్తి పట్ల అంకిత భావం కలిగిన వ్యక్తి సేవాతత్పరుడు ప్రముఖ సామాజిక సేవా కార్యకర్త రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ గాంధీ గ్రామీణ అభివృద్ధి సంస్థ సిఫార్డు స్వచ్ఛంద సంస్థల కోఆర్డినేటర్ న్యాయవాది కీర్తిశేషులు అడుసు మల్లి ప్రభాకర్ రావు అని రేపల్లె కోర్టు సీనియర్ సివిల్ జడ్జి ఎస్ పిడి వెన్నెల అన్నారు. బుధవారం రేపల్లె బార్ అసోసియేషన్ హాల్లో న్యాయవాది స్వర్గీయ అడుసుమల్లి ప్రభాకర్ రావు చిత్రపటాన్ని ఆవిష్కరించారు. అనంతరం అడు సుమల్లి చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనం గా నివాళు లర్పించారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జ్ గీతాశ్రీ సాయివాణి, రేపల్లె రెడ్ క్రాస్ బ్రాంచ్ అధ్యక్షులు డాక్టర్ వసంతం వీరరాఘవయ్య, బార్ అసోసియేషన్ అధ్యక్షులు జీవీ గిరిధర్, ప్రధాన కార్యదర్శి యు శ్రీనివాసరావు, సీనియర్ న్యాయవాది కేసన



రామస్వామి, మాజీ అధ్యక్షులు దారం సాంబశివరావు, గోపాలరావు, బార్ అసోసియేషన్ సభ్యులు రెడ్ క్రాస్ ప్రతినిధులు సయ్యద్ కరిముల్లా ధూళిపాళ్ల వాసు, సాంబశివరావు, ప్రభాకర్ రావు కుటుంబ సభ్యులు కుమారులు శ్రీకాంత్ ఫణి సాహిత్య, అక్క తుంగల ప్రసన్న ప్రజ్ఞం నాగేశ్వరరావు గరికపాటి వెంకటేశ్వరరావు, సౌజన్య, పద్మజ, ప్రభాకర రావు మిత్రులు శ్రేయోభిలాషులు రెడ్ క్రాస్ బ్లడ్ బ్యాంక్ ప్రతినిధులు న్యాయవాదులు న్యాయవాద గుమస్తాలు..కోర్టు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## 12న కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల ధర్నా

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చా లని గత 42 రోజులు కాలం సమ్మె అప్పుడు ఒప్పందం చేసుకున్న మినిట్స్ కాపీ ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదిన జిల్లా కలెక్టర్ దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలో గిద్ద లూరు ప్రాజెక్టు పరిదిలో ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రా లకు తాళాలు వేసి ధర్నాలో పాల్గొంటున్నామని ఏపి అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యద ర్శులు డి.స్వర్ణ, ఏ.మునెమ్మలు సిడిపిఓకి సమ్మె నోటీసు అందచేశారు. అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనాలు మినీ వర్కర్ల ఇచ్చిన జీవోను అమలు చేయాలని ఐసిడియస్‌కు సరిపడే నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కనిగిరి కోర్టు ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ మాట్లాడుతూ ఎవ్వరికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం నిరాకరించబడరాదని అన్నారు. హక్కులు లేని మనిషి బానిసతో సమానమన్నారు. ఎందుకంటే మానవుడు స్వతంత్రంగా జీవించి, తన మనుగడ కాపాడుకోవడానికి హక్కులు ఊతమిస్తాయి. పేదలకు, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందించి వారి హక్కులను కాపాడుకోవడంలో న్యాయ సేవాధికార సంస్థ సేవలు అందిస్తుందని తెలిపారు.న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలి

బాపట్ల, మేజర్‌న్యూస్: మా ప్రభుత్వం హయాంలో చేసిన విస్తరణలో భాగంగా బాపట్ల ప్రజలందరినీ ఒప్పించి ఆరోజు ప్రభుత్వం నుండి కాంపె న్సేషన్ ఇచ్చి



టిడిఆర్ బాండ్లు ఇచ్చి వారందరితో మాట్లాడి విస్తరణ పనులు ప్రారంభించాం. ఇప్పుడు చేయాలంటే అందరిని ఓపించాలి అంతే గాని పట్టణ ప్రజలను భయ బ్రాంతులకు గురి చేయకూడదని, మాస్టర్ ప్లాన్ అమలు చేయగానే మా ఇల్లు , స్థలం పోతుందనే అపోహాలు అవసరం లేదని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. బుధవారం పట్టణంలోని రథం బజార్ వైయస్సార్సీపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలు వినతులు అనుమానాలను నివృత్తం చేసి ముందుకెళ్లాలని మాస్టర్ ప్లాన్ పై మున్సిపల్ కమిషనర్ కు వైఎస్ఆర్సీపి పార్టీ తరఫున అబ్జెక్షన్ ఫైలు ఇవ్వనున్నట్లు కోనా రఘుపతి తెలిపారు. వైఎస్ఆర్సీపి పార్టీ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, కొండల్ రెడ్డి, మణిభూషణ్, నాయకులు పాల్గొన్నారు.


## పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ తనిఖీ

సూర్య ప్రతినిధి, బాపట్ల, మేజర్‌న్యూస్: పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజల నుంచి వస్తున్న అర్జీలు, పరిష్కారంపై ఆరా తీశా రు. ఆయా శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో



సమన్వయం చేస్తు న్న తీరు తెన్నులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అర్జీలు పునరావృతం గాకుండా, పద్ధతి ప్రకారం పరిష్కారం అయ్యేలా పని చేయాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఎవరూ సొంత నిర్ణ యాలు తీసుకోవటం వంటివి చేయరాదని, ప్రభుత్వ నిబంధనలకు తగి నట్టుగా పనిచేయాలని పలు సూచనలు చేశారు.ఆయన వెంట డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, సీపీఓ షాలెమ్ రాజు, మెప్మా పీడి ఆనంద్ సత్యపాల్, తదితరులు ఉన్నారు.

సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల



## మంత్రి ఆనంతో ఎమ్మెల్యే ఏలూరి భేటీ

**రూ.11 కోట్లు సీజీఎఫ్ నిధులు మంజూరు**

**నిధులు కేటాయించడంపై కృతజ్ఞతలు**

**పెండింగ్ నిధులు విడుదల చేయాలని విజ్ఞప్తి**

**డిడిఎన్ఎస్ ప్రతిపాదనలను పరిగణనలోకి తీసుకోవాలి**

**మంత్రికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి**

పర్చూరు, మేజర్‌న్యూస్: రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి ఆనం రామనారాయణరెడ్డితో ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు భేటీ అయ్యారు. బుధవారం సెక్రటేరియట్‌లోని మంత్రి ఛాంబర్‌లో ఆయనను మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా మంత్రి ఇటీవల నియోజకవర్గానికి మంజూరు చేసిన రూ.11 కోట్లు సీజీఎఫ్ (కామన్ గుడ్ ఫండ్) నిధులపై ఎమ్మెల్యే ఏలూరి కృతజ్ఞతలు తెలియజేశారు. ఆలయాల అభివృద్ధి, మౌలిక సదుపాయాల ఏర్పాటుకు ఈ నిధులు ఉపయోగపడనున్నాయని తెలిపారు. నియోజకవర్గంలో దేవాలయాల అభివృద్ధికి కృషి చేస్తున్నట్లు పేర్కొన్నారు. ప్రధానంగా నూతన ఆలయాల నిర్మాణానికి పూర్తి సహాయ సహకారాలు అందించాలని కోరారు. పలు దేవాలయాలు ధూపదీప నైవేద్యాలకు నోచుకోవడం లేదని తక్షణమే ఆలయాల పునర్ వైభవానికి కృషి చేయాలని కోరారు. సీజీఎఫ్ పెండింగ్ నిధుల విడుదల కోరిన ఎమ్మెల్యే సమావేశంలో ఇప్పటికే ప్రతిపాదించిన పలు ఆలయాల సీజీఎఫ్ ప్రాజెక్టులు ఇంకా పెండింగ్‌లో ఉన్నాయని పేర్కొన్నారు. వాటిని త్వరితగతిన పరిశీలించి విడుదల చేయాలంటూ మంత్రిని కోరారు. ఆలయాల పునరుద్ధరణ, మరమ్మతులు, నిర్మాణం వంటి కీలక పనులు అంశాలపై చర్యలు తీసుకోవాలని కోరారు. డిడిఎన్ఎస్ ప్రతిపాదనలకు ప్రాధాన్యం డిడిఎన్ఎస్ పరిధిలో సమర్పించిన తాజా ప్రతిపాదనలను కూడా పరిగణలోకి తీసుకోవాలని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. కార్యక్రమంలో ఎమ్మెల్యే ఏలూరితోపాటు ఎమ్మెల్యే ముత్తుముల అశోక్ రెడ్డి, ఏపిఐఐసీ చైర్మన్ మంతెన రామరాజు ఉన్నారు.

## ఒంగోలులో ఆలిండియా రేడియో స్టేషన్‌ను ఏర్పాటు చేయాలి

**ఏడిజీ దీపక్ కపాడియాను కోరిన ఎంపి మాగుంట**



ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఒంగోలు నగరంలో ఆలిండియా రేడియో స్టషన్‌ను ఏర్పాటు చేయాలని ఆలిండియా రేడియో ఏడిజీ దీపక్ కపాడియాని ఒంగోలు పార్లమెంట్ సభ్యులు మాగుంట శ్రీనివాసులురెడ్డి కోరారు. బుధవారం ఢిల్లీలో ఆయన మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పలు విషయాలు మాట్లాడారు. ఒంగోలులో రేడియో స్టేషన్ ఏర్పాటు చేయాలని కోరుతూ దాని ప్రాధాన్యతను వివరించారు.

## కొత్త కళ్లద్దాలు పెట్టుకుని స్పష్టంగా చూడు

**కూటమి చూసి ఓర్వలేక రాద్ధాంతం: గూడూరి ఎరిక్షన్‌బాబు**



పుల్లలచెరువు, మేజర్‌న్యూస్: యర్రగొండ పాలెంలో అన్న క్యాంటీన్ పనులను ఇన్‌ఛార్జి గూడూరి ఎరిక్షన్ బాబు బుధవారం ఉదయం పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పేదల ఆకలి తీర్చాలని అన్న క్యాంటీన్లు ఏర్పాటు ఘనత సీఎం చంద్రబాబు నాయుడుదే అన్నారు. తెలుగుదేశం హయాంలో పేదలకు అనేక సంక్షేమ పథకాలు అందుతున్నాయని, అన్న క్యాంటీన్‌లలో ఐదు రుపాయలకే భోజనం ఏర్పాటు చేశారన్నారు. మూడు పూట్లా పేదలకు ఆహారం దొరికే విధంగా రాష్ట్రంలో అన్న క్యాంటీన్లు ఏర్పాటు చేస్తున్నారన్నారు. జగన్ పాలనలో రద్దు చేసినా రాష్ట్రంలో కొన్ని చోట్ల టీడీపీ నాయకులు ఉచితంగా ఏర్పాటు చేశారని గుర్తు చేశారు. పేదల ఆకలిని తీర్చేందుకు అన్న క్యాంటీన్ యర్రగొండపాలెం కేంద్రంలో సిద్ధమవుతోందని చెప్పారు. జనవరి నాటికి ప్రారంభించేందుకు అధికారులు సన్నాహాలు చేస్తున్నారని తెలిపారు. పేదల ఆరోగ్యం సంక్షేమమే కూటమి ప్రభుత్వ లక్ష్యమని, నియోజకవర్గంలో 10.60 కోట్లతో రోడ్ల నిర్మాణానికి, ఐదు కోట్లతో సిమెంటు రోడ్ల నిర్మాణం, 1.70 కోట్లు కస్తూర్బా గాంధీ పాఠశాలకు, 4.28 లక్షలతో చెట్లమిట్ల బి చెర్లోపల్లికి రోడ్డు, అలాగే దోర్నాల బస్టాండు నిర్మాణానికి జిల్లా కలెక్టర్ అధికారికంగా స్థలం కేటాయించడం జరిగిందని తెలియజేశారు. పుల్లలచెరువు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 30 లక్షలతో డైనింగ్ హాల్ నిర్మాణం చేపట్టబోతున్నామని తెలియజేశారు. తాటిపర్తి చంద్రశేఖర్‌కు మేం చేసిన అభివృద్ధి కనపడకపోతే కొత్త కళ్ళజోడు పెట్టుకొని చూడాలని, కూటమి ప్రభుత్వం చేసిన అభివృద్ధి ఏమిటో స్పష్టంగా కనిపిస్తుందన్నారు. 2019లో వైసిపి ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు మార్కాపురం జిల్లా ప్రస్తావన తేలేదు. ఎన్నికల ముందు ఇచ్చిన మాట ప్రకారం కూటమి ఏర్పడిన తరువాత 18 నెలలకే మార్కాపురం జిల్లా కేంద్రంగా ప్రకటించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎర్రగొండపాలెం మండల పార్టీ అధ్యక్షుడు చిట్యాల వెంగలరెడ్డి నాయకులు శనగ నారాయణరెడ్డి, బోగోలు వెంకటసుబ్బారెడ్డి, వేగినాటి శ్రీను, తోట మహేష్ నాయుడు, వెంకట కోటయ్య, ఎంపీడీవో శ్రీనివాస్, పంచాయతీ సెక్రెటరీ రామసుబ్బయ్య తదితరులు ఉన్నారు.







## అయ్యప్పస్వామి శరణుఘోషతో నగరోత్సవం

**మాజీ మంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా కుటుంబ సభ్యులు - పెద్ద సంఖ్యలో పాల్గొన్న సర్వదీక్షా స్వాములు, భక్తులు**



**శోభాయమానంగా నగరోత్సవం**

చీమకుర్తి, మేజర్‌న్యూస్: శ్రీహరిహర క్షేత్రంలో శ్రీహరిహరసుత అయ్యప్పస్వామి విశేష పూజ అత్యంత వైభవంగా నిర్వహించారు. అయ్యప్పస్వామికి మాజీ మంత్రి శిద్దా రాఘవరావు, శిద్దా పాండురంగరావు, శిద్దా సుధాకర్ తమ కుటుంబ సభ్యులతో కలసి పూజలు, అలంకరణ వైభవంగా నిర్వహించారు. అనంతరం శిద్దా రాఘవరావు దంపతులు కుటుంబ సభ్యులతో విశేష పూజలు నిర్వహించి మహా హారతులు సమర్పించారు. వేదపండితులు నేలబోట్ల రామకృష్ణ శాస్త్రి అల్లూరి మనోజ్ఞశర్మ బృందం ఆధ్వర్యంలో పూజా క్రతువు నిర్వహించారు. శిద్దా వెంకటేశ్వర్లు వెంకట సుబ్బమ్మ ట్రస్ట్ ఆధ్వర్యంలో భక్తులకు, సర్వదీక్ష స్వాములకు బిక్ష ఏర్పాటు చేశారు. మాజీమంత్రి శిద్దా రాఘవరావు దంపతులు, కుటుంబ సభ్యుల ఆధ్వర్యంలో శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం వీనులవిందుగా, కమనీయంగా సాగింది. ఈ సందర్భంగా ఊరేగింపు రథాన్ని సుందరంగా అలంకరించారు. శిద్దా రాఘవరావు దంపతులు, శిద్దా సుధీర్‌కుమార్ దంపతులు, శిద్దా సుధాకర్, శిద్దా కుటుంబ సభ్యులు పూజలు నిర్వహించి నగరోత్సవాన్ని ప్రారంభించారు. చిన్నారులు సాంప్రదాయ దుస్తులతో జ్యోతి ప్రదర్శన నగరోత్సవానికి ప్రత్యేక శోభను తెచ్చింది. శ్రీ అయ్యప్పస్వామి నగరోత్సవం శిద్దా రాఘవరావు నివాసం వరకు సాగింది. ఈ కార్యక్రమంలో శిద్దా కుటుంబ సభ్యులు, వాసవి మహిళలు, ప్రముఖులు పాల్గొన్నారు. ఆలయ అర్చకులు సుబ్రహ్మణ్యం శర్మ, హరి వెంకట కుమరాచార్యులు, హరికృష్ణశర్మ, కృష్ణశర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు.










## గెలక్సీ గ్రానైట్ నూతన అధ్యక్షులుగా శిద్దా సుధీర్‌కుమార్

**అట్టహాసంగా క్వారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ప్రమాణ స్వీకార మహోత్సవం**

ఒంగోలు, మేజర్‌న్యూస్: ఒంగోలు కె.బి.రెస్టారెంట్‌లో బుధవారం జరిగిన గెలక్సీ గ్రానైట్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ ప్రమాణ స్వీకార వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా హాజరైన గెలక్సీ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు జ్యోతి ప్రజ్వలనతో ప్రారంభించారు. అనంతరం జరిగిన సమావేశంలో అసోసియేషన్ సభ్యులు మాట్లాడుతూ 35 ఏళ్ల చరిత్ర కలిగిన అసోసియేషన్ ఎన్నో సమస్యలు అధిగమించి పూర్తిస్థాయిలో అందరి సహకారంతో అభివృద్ధి చేయాలని నూతన కార్యవర్గ సభ్యులకు సూచించారు. అనంతరం గెలక్సీ గ్రానైట్ క్వారీ ఓనర్స్ అసోసియేషన్ నూతన అధ్యక్షులుగా శిద్దా సుధీర్‌కుమార్ ప్రమాణ స్వీకారం చేశారు. వైస్ ప్రెసిడెంట్స్‌గా శ్రీధర్ ఆనంద్, శిద్దా భరత్, శిల్పా రెడ్డి, జనరల్ సెక్రెటరీగా రవి చంద్రన్, జాయింట్ సెక్రెటరీగా భాస్కర్‌రెడ్డి, నవీన్ కుమార్‌రెడ్డి, ట్రెజరర్‌గా బదరి నారాయణతో పాటుగా ఎగ్జిక్యూటివ్ సభ్యులు ప్రమాణ స్వీకారం చేశారు. నూతన అధ్యక్షులుగా ఎన్నికైన శిద్దా సుధీర్ కుమార్ మాట్లాడుతూ తన మీద నమ్మకం ఉంచి అధ్యక్షులుగా ఎన్నుకున్న గెలక్సీ గ్రానైట్ ఓనర్స్ పెద్దలకు ధన్యవాదాలు తెలిపారు. గెలక్సీ అసోసియేషన్ పెద్దల సహకారంతో అసోసియేషన్ అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. ఈ కార్యక్రమంలో రావిపూడి లక్ష్మినారాయణ, కె.సుబ్బారెడ్డి, సురేంద్రరెడ్డి, శిద్దా హనుమంతరావు, ఎం.శివరామ్, అనిల్, అజీమ్, చంద్రారెడ్డి, మైనింగ్ శాఖ అధికారులు డి.డి.ఎం.జి. రాజశేఖర్, ఎ.డి.ఎం.జి రామచంద్ర, ఏ.జి.వర్మ, చీమకుర్తి గెలక్సీ క్వారీ ఓనర్స్ పాల్గొన్నారు. అనంతరం నూతన అధ్యక్షులుగా ప్రమాణ స్వీకారం చేసిన శిద్దా సుధీర్ కుమార్‌ను పలువురు అభినందిస్తూ సత్కరించారు.

# పెన్షనర్స్ సమస్యలపై అవగాహన సదస్సు

బాపట్ల, మేజర్‌న్యూస్: ఈనెల 12వ తేదీన బాపట్ల తిరుమల తిరుపతి దేవస్థానం వారి కళ్యాణ మండపంలో సైనిక వెల్ఫేర్ డిపార్ట్మెంట్ ఆధ్వర్యంలో ఆర్మీ నేవీ ఎయిర్ఫోర్స్ కు చెందిన మాజీ సైనికుల కుటుంబ సభ్యులు వీరనారిమణులు వీర మాతలు చెందిన పెన్షన్ స్పర్స్ సంబంధిత సమస్యలపై భారీ స్థాయిలో అవగాహన సదస్సు నిర్వహిస్తున్నట్లు మాజీ సైనిక వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణశీల, రాష్ట్ర అధ్యక్షులు తాండ్ర సాంబశివరావు తెలిపారు. ఒకసారి చూడు వాయిస్ తప్పు వస్తది. సందర్భంగా బుధవారం గుణ షీలా మాట్లాడుతూ డిఫెన్స్ పెన్షనర్స్ కు సంబంధించిన అన్ని రకాల



సమస్యలను పరిష్కరించడానికి అవగాహన కల్పించడానికి pcda అలహాబాద్ నుండి cda సికింద్రాబాద్ నుండి ఉన్నతాధికారులు వస్తున్నట్లు తెలిపారు ఆర్మీ నావి ఎయిర్ఫోర్స్ కు చెందిన పలు రికార్డు ఆఫీసుల నుండి కూడా అధికారులు వస్తున్నట్లు ఈ సదా అవకాశం ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. స్పర్స్ అవుట్ రిచ్ కార్యక్రమంలో బాపట్ల కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్, సైనిక్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్ డైరెక్టర్ బ్రిగేడియర్ వి వెంకటరెడ్డి లు కూడా పాల్గొంటారని సైనికు వెల్ఫేర్ ఆఫీసర్ శ్రీమతి గుణ షీలా తెలిపారు. ఈ ప్రోగ్రాం ఏర్పాట్లను పర్యవేక్షించిన వారిలో సూపర్నెంట్ ఆనంద్ శ్రీనివాస్ రెడ్డి సుబ్రహ్మణ్యం అసోసియేషన్ అధ్యక్షులు పుట్ట ఆదిశేషరెడ్డి జనరల్ సెక్రెటరీ షేక్ మొహిద్దిన్ జాయింట్ సెక్రెటరీ పీతా సారథి సీనియర్ మాజీ సైనికులు పాల్గొన్నారు.



## విత్తనాలు ఎంపికలో అధికారులు సూచనలు

రేపల్లె, మేజర్‌న్యూస్: రానున్న రెండో పంట వేసేవారు నాణ్యమైన విత్తనాలను ఎంపిక చేసుకుని వ్యవసాయ శాఖ అధికారుల సూచనలు పాటించి అధిక దిగుబడి పొందాలని మండల వ్యవసాయ శాఖ అధికారి అవ్వారు మహేష్ బాబు సూచించారు. బుధవారం మండలంలోని చాత్రగడ్డ, కామరాజుగడ్డ గ్రామంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఏవో మాట్లాడుతూ విత్తనాలు ఎంపికలో జాగ్రత్త లు పాటించాలి విత్తన శుద్ధి ముక్యం అని దాని కొరకు ట్రైకోడెర్మా విరిడి మందును 10 గ్రాములు ను కేజీ విత్తనానికి మినుము పెసర లలో పిచికారి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో భువనేశ్వరి, రైతులు పాల్గొన్నారు.



## ఎడ్లూరుపాడులో 'పొలం పిలుస్తుంది'

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: రైతులకి మినప పంట లోను దోమ నివారించుకోవడానికి ఎల్లో, బ్లూ జిగురు అట్టలు వాడుకోవాలని మండల వ్యవసాయ శాఖ అధికారి ఐ.కాశీ విశ్వనాథ్ పేర్కొన్నారు. బుధవారం మండల పరిధిలోని ఎడ్లూరుపాడు గ్రామంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా రైతులకు ఎరువుల యాజమాన్యం గురించి తెలియపరచడం జరిగింది. పురుగు గుడ్లను నివారించుకోవాలని తెలియపరిచారు. ఈ గ్రామ రైతులను ఉద్దేశించి ప్రభుత్వం నుంచి వస్తున్న సబ్సిడీ రాయితీని వినియోగించుకోవాలన్నారు.

## శక్తి యాప్, డ్రగ్స్‌పై విద్యార్థులకు అవగాహన



వేటపాలెం మేజర్‌న్యూస్: బాపట్ల ఎస్పీ బి. ఉమామహేశ్వరరావు ఐపీఎస్ ఆదేశాలతో, చీరాల డిఎస్పీ మోయిన్ సూచనల మేరకు శక్తి టీం వివిధ పాఠశాలల్లో అవగాహన కార్యక్రమాలు నిర్వహించింది. శక్తి టీం ఎస్సై హరిబాబు, కానిస్టేబుల్ కే. సుబ్బారావు వేటపాలెం మండలంలోని దేశాయిపేట పంచాయతీ ఎయిడెడ్ స్కూల్, ఐటిఐ కాలనీ, నీలకంఠాపురం మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో విద్యార్థులకు శక్తి యాప్ వినియోగం, పిల్లల భద్రత, మాదకద్రవ్యాల హానికర ప్రభావాలు, పోక్సో చట్టంపై అవగా హన కల్పించారు. కానిస్టేబుల్ సుబ్బారావు మాట్లాడుతూ, ఆకస్మిక ప్రమాద సమయంలో శక్తి యాప్ అత్యంత ఉపయోగకరంగా ఉంటుందని వివరించారు. "డ్రగ్స్ వద్దు బ్రో" ప్రచారంలో భాగంగా యువతలో పెరుగుతున్న డ్రగ్స్ దుర్వినియోగం వల్ల చదువు, ఆరోగ్యం, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావాలు పడుతున్నాయని విద్యార్థులకు తెలియజేశారు. వేటపాలెం పరిధిలో డ్రగ్స్‌పై నిఘాను మరింత బలపరుస్తామని శక్తి టీం వెల్లడించింది. స్కూల్ ప్రధానోపాధ్యాయులు శ్రీనివాస్ రెడ్డి, అరుణ కుమారి, రామాంజనేయులు, ఇందిరా, శ్రీవిద్య, శక్తి టీం ఇన్‌చార్జి ఎస్సై హరి బాబు, కానిస్టేబుల్ సుబ్బారావు పాల్గొన్నారు.



## పేద దివ్యాంగులకు అల్పాహారం, బట్టలు పంపిణీ

చిన్నగంజాం, మేజర్‌న్యూస్: చిన్నగంజాం అంబేద్కర్ నగర్‌లో క్రిస్మస్ పర్వదినాన్ని పురస్కరించుకుని బుధవారం అంబేద్కర్ ఎంప్లాయిస్ అసోసియేషన్, గ్రామ పెద్దలు, అంబేద్కర్ యూత్ ఆధ్వర్యంలో క్రిస్మస్ క్యారల్స్ నిర్వహించారు. ఈ సందర్భంగా పేద దివ్యాంగులు, మానసిక అస్వస్థతగలవారు, పక్షవాతంతో ఇంటికే పరిమితమైనవారు వంటి 20 మందికి అల్పాహారం, వాటర్ బాటిల్స్ పంపిణీ చేసి, ఇద్దరికి బట్టలు అందజేశారు. డాక్టర్ మేకల హేమా మాధురి, క్యూసీ ఇంజనీర్ జ్యోతి త్యాగరాజులు స్వయంగా అందజేశారు. బ్రదర్ మేషక్ బాబు తదితరులు పాల్గొన్నారు.




## రక్షిత మంచిని ట్యాంకులను శుభ్రం చేసుకోవాలి

జరుగుమల్లి, మేజర్‌న్యూస్: గ్రామాల్లో ఉన్న రక్షిత మంచినీటి ట్యాంకులను శుభ్రం చేసుకోవాల్సిన బాధ్యత మన అందరిపై ఉందని డిప్యూటీ ఎంపీడీవో జీవి కామేశ్వర పేర్కొన్నారు బుధవారం మండల పరిధిలోని సత్తుకుపాడు పంచాయతీ పరిధిలో ఉన్న జనార్ధనపురం గ్రామంలో ఉన్న రక్షిత మంచినీళ్లు ట్యాంకులను చుట్టూ ఉన్న పిచ్చి మొక్కలను తొలగించే కార్యక్రమం చేపట్టారు. ఇది మన అందరి బాధ్యత అని మరోసారి గుర్తు చేశారు. 15 రోజులు ఒకసారి రక్షిత మంచినీటి ట్యాంకులను కోరినేషన్ తప్పనిసరి చేయించాలన్నారు. తాగే నీరు స్వచ్ఛమైన నేను తాగితే ఎటువంటి రోగాలు రావని మరోసారి గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో ఆర్డబ్ల్యూఎస్ ఏఈ జాన్ పాన్ రాజ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం చేపట్టారు.

## ఘనంగా కోటి సంతకాల సేకరణ ముగింపు



భట్టిప్రోలు,మేజర్‌న్యూస్: వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అధినేత మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి మెడికల్ కాలేజీల ప్రైవేటీకరణకు వ్యతిరేకంగా ఎంతో ప్రతిష్టాత్మకంగా చేపట్టిన కోటి సంతకాల సేకరణ కార్యక్రమం వేమూరు నియోజకవర్గం భట్టిప్రోలు మండలం అద్దేపల్లి గ్రామంలో వైసీపీ రాష్ట్ర అధికార ప్రతినిధి వేమూరు నియోజకవర్గ సమన్వయకర్త వరికూటి అశోక్ బాబు ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఫ్లెక్సీలతో ఏర్పాటు చేసిన 17 మెడికల్ కాలేజీల నమూనాలను చూపిస్తూ రాష్ట్రంలో ఎన్ని మెడికల్ కాలేజీలు పూర్తి అయినవో ప్రజలకు అర్థం అయ్యేలా అశోక్ బాబు వివరించారు. అనంతరం విలేకరులతో ఆయన మాట్లాడుతూ చుండూరు మండల పరిధిలో 15758 మంది సంతకాలు చేయడం జరిగిందన్నారు. అదేవిధంగా కొల్లూరు 12737,భట్టిప్రోలు 11184, అమృతలూరు 12058,వేమూరు మండలంలో 10246 మంది సంతకాలు చేయడం జరిగిందని, నియోజకవర్గంలోని ఐదు మండలాల్లో మొత్తం 62 వేల 037 మంది సంతకాలు చేశారని అశోక్ బాబు తెలిపారు. కూటమి ప్రభుత్వ నాయకులకు రాష్ట్రంలో పూర్తి కాబడిన మెడికల్ కాలేజీలు వారి కళ్ళకు కనబడడం లేదని కనిపించని వారు దివ్యాంగుల పెన్షన్ కు అర్హులుగ అవుతారని ఎద్దేవా చేశారు. తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్,డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు అశోక్ బాబు పూలమాలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం వైఎస్ఆర్సిపి నాయకులు కార్యకర్తలు, అభిమానులతో కలిసి సంతకాలతో సేకరించిన 62 వేల పైచిలుకు కోటి సంతకాల పాంప్లెట్లను ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వైఎస్ ఆర్సిపి మెడికల్ కాలేజీల శకటంలో బాపట్ల పట్టణంలోని వైఎస్ఆర్సిపి కార్యాలయంలో అందజేసేందుకు పలువురు నాయకులు కార్యకర్తలు కలిసి అశోక్ బాబు బాపట్ల వెళ్లారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ పరిధిలోని పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.




## అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం

రేపల్లె, మేజర్‌న్యూస్: మానవ సమాజంలో స్వేచ్ఛ, సమానత్వము, న్యాయము, భావ ప్రకటన చాలా అవసరమని ఇన్చార్జి ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం నరసయ్య అన్నారు. బుధవారం స్థానిక శ్రీ ఏ బి ఆర్ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో రాజనీతి శాస్త్రం అధ్యాపకురాలు ఎన్ సుభాషిణి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మానవ హక్కుల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి ప్రిన్సిపాల్ మాట్లాడుతూ ఐక్య రాజ్య సమితి చార్టర్ లోని మానవ హక్కుల ప్రాధాన్యతతో కూడుకున్నయని తెలిపారు. భౌతిక శాస్త్ర అధ్యాపకులు ఏ. కోటేశ్వరరావు మాట్లాడుతూ విధులు సక్రమంగా నిర్వర్తించినప్పుడే, హక్కులు సాధించుకోగలమని పేర్కొన్నారు. ఆంగ్ల అధ్యాపకులు కె బాలగురవయ్య మాట్లాడుతూ విద్యార్థులు మానవ హక్కులు గురించి తెల్సుకొని, తమ భవిష్యత్ నిర్మాణంలో ముందుకు సాగాలని హితవు పలికారు. ఈ కార్యక్రమంలో మొదటి సంవత్సర బిఎస్సీ చదువుతున్న, కుమారి అక్షిత, దత్త శ్రీ విష్ణువు, మానవ హక్కుల గురించి మాట్లాడారు విద్యార్థిని, విద్యార్థులు పాల్గొన్నారు.

# 12న రక్షణ సేవ పెన్షనర్లకు అవగాహన సదస్సు

సూర్య ప్రతినిధి బాపట్ల



రక్షణ సేవ పెన్షనర్లు, రక్షణ పౌర పెన్షనర్లు కుటుంబ పెన్షనర్లు (స్పర్శ్) సంబంధించిన ఫిర్యాదులు పరిష్కారం చేయబడుతుందని జిల్లా సైనిక్ సంక్షేమ శాఖ అధికారిణి ఆర్. గుణషీలా బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ నెల 12న బాపట్ల జిల్లా కేంద్రం, కొత్త ఆర్టీసీ బస్టాండ్ సమీపాన %ం%ఉన్న తిరుమల తిరుపతి దేవస్థానం (టిటిడి) కళ్యాణ నందు ఉదయం 10 గంటలకు సి డి ఎ సికింద్రాబాద్ వారి ఆధ్వర్యంలో సిస్టం ఫర్ పెన్షన్ అడ్మినిస్ట్రేషన్ రక్ష స్పర్స్ అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరుగుతుం దని, ఈ కార్యక్రమంలో రక్షణ సేవ పెన్షనర్లు, రక్షణ పౌర పెన్షనర్లు, కుటుంబ పెన్షనర్లు సంబంధించిన ఫిర్యాదులు, ప్రశ్నలకు రక్షణ ఖాతాల విభాగం అధికారులు, సిబ్బంది హాజరై పరిష్కారం చేయబడుతుందని, రక్షణ పెన్షనర్లు మాన్యువల్, డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్లను కూడా సమర్పించవచ్చునని, ఈ కార్యక్రమానికి ఆర్మీ రికార్డ్స్ నుండి సంబంధిత అధికారులు అందు బాటులో ఉంటారని, ఈ అవగాహన కార్యక్రమానికి గుంటూరు, బాపట్ల, పలనాడు జిల్లాలలో నివసిస్తున్న రక్షణ శాఖ పెన్షనర్లందరూ తమ ఒరిజినల్ మిలటరీ డిశ్చార్జ్ సర్టిఫికెట్లును, పెన్షన్ పేమెంటు ఆర్డర్ పెన్షన్ పాస్ బుక్,ఆధార్ కార్డు, పాన్ కార్డు, తమ కుటుంబ సభ్యుల వివరములు, తమ పెన్షన్ కి లింక్ చేయబడిన మొబైల్ తీసుకొని రావాలని తెలిపారు. ఈ సువర్ణ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తమ సందేహాలను నివృత్తి చేసుకోవడానికి, తమ ఫిర్యాదులను పరిష్కరం చేసుకోవచ్చునని ఆమె ఆ ప్రకటనలు తెలిపారు.

## నూతన సిఐని కలిసిన రంగసాయియాదవ్




హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి సర్కిల్ ఇన్స్పెక్టర్‌గా నూతనంగా బాధ్యతలు స్వీకరించిన సీఐ ఉప్పు శ్రీనివాసులును బుధ వారం సిఐ కార్యాలయంలో టిడిపి రాష్ట్ర తెలుగు యువత కార్యదర్శి, ఉమ్మన పల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు మువ్వా రంగ సాయి యాదవ్ మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.



## 12న కలెక్టరేట్ వద్ద అంగన్‌వాడీల ధర్నా

గిద్దలూరు, మేజర్‌న్యూస్: అంగన్‌వాడీల సమస్యలు పరిష్కారం చేయాలని ఎన్నికలలో ఇచ్చిన హామీని నెరవేర్చా లని గత 42 రోజులు కాలం సమ్మె అప్పుడు ఒప్పందం చేసుకున్న మినిట్స్ కాపీ ప్రకారం హామీలను అమలు చేయాలని డిమాండ్ చేస్తూ ఈ నెల 12వ తేదిన జిల్లా కలెక్టర్ దగ్గర రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న ధర్నాలో గిద్ద లూరు ప్రాజెక్టు పరిదిలో ఉన్న అన్ని అంగన్‌వాడీ కేంద్రా లకు తాళాలు వేసి ధర్నాలో పాల్గొంటున్నామని ఏపి అంగన్ వాడీ వర్కర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ అధ్యక్ష కార్యద ర్శులు డి.స్వర్ణ, ఏ.మునెమ్మలు సిడిపిఓకి సమ్మె నోటీసు అందచేశారు. అంగన్‌వాడీ వర్కర్లకు కనీస వేతనాలు మినీ వర్కర్ల ఇచ్చిన జీవోను అమలు చేయాలని ఐసిడియస్‌కు సరిపడే నిధులు కేటాయించాలని అన్నారు. ఈ కార్యక్ర మంలో అంగన్‌వాడీ టీచర్లు, ఆయాలు పాల్గొన్నారు.



## మానవ హక్కుల దినోత్సవ వేడుకలు

కనిగిరి, మేజర్‌న్యూస్: మానవ హక్కుల దినోత్సవాన్ని పురస్కరించుకుని బుధవారం కనిగిరి కోర్టు ఆవరణలో న్యాయ సేవాధికార సంస్థ ఆధ్వర్యంలో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సందర్భంగా మండల న్యాయ సేవాధికార సంస్థ చైర్మన్, జడ్జి బి.రూపశ్రీ మాట్లాడుతూ ఎవ్వరికి స్వేచ్ఛ, సమానత్వం, న్యాయం నిరాకరించబడరాదని అన్నారు. హక్కులు లేని మనిషి బానిసతో సమానమన్నారు. ఎందుకంటే మానవుడు స్వతంత్రంగా జీవించి, తన మనుగడ కాపాడుకోవడానికి హక్కులు ఊతమిస్తాయి. పేదలకు, బలహీన వర్గాల వారికి ఉచిత న్యాయ సలహాలు, సహాయం అందించి వారి హక్కులను కాపాడుకోవడంలో న్యాయ సేవాధికార సంస్థ సేవలు అందిస్తుందని తెలిపారు.న్యాయవాదులు, పారా లీగల్ వాలంటీర్లు, న్యాయ సేవాధికార సంస్థ సిబ్బంది పాల్గొన్నారు.

## ప్రజల అభ్యంతరాలను పరిగణలోకి తీసుకోవాలి



బాపట్ల, మేజర్‌న్యూస్: మా ప్రభుత్వం హయాంలో చేసిన విస్తరణలో భాగంగా బాపట్ల ప్రజలందరినీ ఒప్పించి ఆరోజు ప్రభుత్వం నుండి కాంపె న్సేషన్ ఇచ్చి టిడిఆర్ బాండ్లు ఇచ్చి వారందరితో మాట్లాడి విస్తరణ పనులు ప్రారంభించాం. ఇప్పుడు చేయాలంటే అందరిని ఓపించాలి అంతే గాని పట్టణ ప్రజలను భయ బ్రాంతులకు గురి చేయకూడదని, మాస్టర్ ప్లాన్ అమలు చేయగానే మా ఇల్లు , స్థలం పోతుందనే అపోహాలు అవసరం లేద ని మాజీ ఎమ్మెల్యే కోన రఘుపతి అన్నారు. బుధవారం పట్టణంలోని రథం బజార్ వైయస్సార్సీపి కార్యాలయంలో విలేకరులతో మాట్లాడుతూ ప్రజల సమస్యలు వినతులు అనుమానాలను నివృత్తం చేసి ముందుకెళ్లాలని మాస్టర్ ప్లాన్ పై మున్సిపల్ కమిషనర్ కు వైఎస్ఆర్సిపి పార్టీ తరఫున అబ్జెక్షన్ ఫైలు ఇవ్వనున్నట్లు కోనా రఘుపతి తెలిపారు. వైఎస్ఆర్సిపి పార్టీ నాయకులు చేజర్ల నారాయణరెడ్డి, కొండల్ రెడ్డి, మణిభూషణ్, నాయకులు పాల్గొన్నారు.

## పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ తనిఖీ



సూర్య ప్రతినిధి, బాపట్ల, మేజర్‌న్యూస్: పిజిఆర్ఎస్ కమాండ్ కంట్రోల్ రూమ్ ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్ బుధవారం రాత్రి ఆకస్మికంగా తనిఖీ చేశారు. ప్రజ ల నుంచి వస్తున్న అర్జీలు, పరిష్కారంపై ఆరా తీశా రు. ఆయా శాఖల జిల్లా, మండల స్థాయి అధికారులతో సమన్వయం చేస్తు న్న తీరు తెన్నులను ఆయన అడిగి తెలుసుకున్నారు. అర్జీలు పునరావృతం గాకుండా, పద్ధతి ప్రకారం పరిష్కారం అయ్యేలా పని చేయాలన్నారు. సాంకేతిక సమస్యలు ఉంటే తక్షణమే నా దృష్టికి తీసుకురావాలని ఆయన చెప్పారు. ఎవరూ సొంత నిర్ణ యాలు తీసుకోవటం వంటివి చేయరాదని, ప్రభుత్వ నిబంధనలకు తగి నట్టుగా పనిచేయాలని పలు సూచనలు చేశారు.ఆయన వెంట డి ఆర్ ఓ జి.గంగాధర్ గౌడ్, సీపీఓ షాలెమ్ రాజు, మెప్మా పీడి ఆనంద్ సత్యపాల్, తదితరులు ఉన్నారు.

# తల్లిదండ్రులను హత్య చేసిన నిందితుడికి జీవితఖైదు

సూర్య ప్రతినిధి బాపట్ల



నేరస్థులకు న్యాయస్థానంలో శిక్ష పడినప్పుడే బాధితులకు నిజమైన న్యాయం జరిగినట్లు అవుతుందని జిల్లా ఎస్పీ బి. ఉమామహేశ్వర్ తెలిపారు. బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని అప్పికట్ల గ్రామంలో 2024 సంవత్సరం డిసెంబర్ 14న పాగోలు కిరణ్ చంద్ర (45 సంవత్సరాలు) తన తల్లిదండ్రులను అత్యంత క్రూరంగా హత్య చేశాడు. బాపట్ల రూరల్ పోలీసులు కేసు నమోదు చేసి అతడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలించారు. బాపట్ల 6వ అదనపు జిల్లా సెషన్స్ జడ్జి కె. శ్యామ్ బాబు నిందితుడికి జీవిత ఖైదు, రూ.10,000 జరిమానా విధిస్తూ బుధవారం తీర్పు వెలువరించారు. అప్పికట్ల గ్రామానికి చెందిన నిందితుడు పాగోలు కిరణ్ చంద్రకు వివాహం అయి, చీరాలలోని పోస్టాఫీసులో పనిచేస్తూ జీవనం సాగించేవాడు. నిందితుడికి ఒక అక్క ఉంది. నిందితుడి తండ్రి ప్రభుత్వ ఉపాధ్యాయునిగా పని చేసి రిటైర్ అయ్యి, పెన్షన్ పొందుతున్నాడు. పెన్షన్ వచ్చిన ప్రతిసారి నిందితుడు డబ్బులు ఇవ్వాలని గొడవ పెట్టేవాడు.తల్లిదండ్రుల ఆస్తిని తనకు రాయక, తన అక్కకు లేదా ఆమె పిల్లలకు రాసేస్తారేమో అన్న అనుమానంతో తరచూ గొడవలు చేసి, ఇవ్వకపోతే చంపేస్తా అని బెదిరించేవాడు. 14.12.2024 అర్ధరాత్రి 12.30 గంటల సమయంలో నిందితుడు హత్య చేసి పరారైనాడు. మృతుల కుమార్తె మునిపల్లి లోక కల్యాణి ఇచ్చిన ఫిర్యాదు మేరకు బాపట్ల రూరల్ పోలీస్ స్టేషన్ ఎస్ఐ ఎం. శ్రీనివాసులు క్రైమ్. నెం 193/2024 యూ/ఎస్ 103(1) బి ఎన్ ఎస్ గా కేసు నమోదు చేశారు. న్యాయస్థానాలు కఠినమైన శిక్షలు విధించినప్పుడే ఇలాంటి నేరాలు తగ్గుతాయని, నేరాలకు పాల్పడాలనుకునే వారి మనసులో భయం ఏర్పడుతుందని తెలిపారు.

## పేదరిక నిర్మూలనకు కళల లక్ష్యాన్ని సాధించాలి




సిఎస్‌పురం, మేజర్ న్యూస్: గ్రామాల్లో డ్వాక్రా మహిళల పేదరిక నిర్మూలనకు ప్రణాళికలతో తమ కళల స్వప్నాన్ని సాధించడానికి గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు ప్రత్యేకదృష్టి పెట్టాలని వెలుగు ఎపియం యం.లక్ష్మీనారాయణ తెలిపారు. బుధవారం స్థానిక వెలుగు కార్యాలయంలో గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు, గ్రూపు లీడర్లతో సమావేశం నిర్వహించి రాబోవు అయిదు సంవత్సరాలకు సంబంధించి వ్యక్తిగత, కుటుంబ, గ్రామఅభివృద్ధి కళలను సాధించడానికి ప్రణాళిక ప్రకారం తీసుకోవలసిన చర్యల గురించి వివరించారు. అదేవిధంగా ఆదర్శ గ్రామాలకు అవసరమైన పచ్చదనం పరిశుభ్రత, వ్యవసాయం, నీటి సదుపాయం, రవాణా, రహదారుల నిర్మాణం, విద్య, వైద్య వసతులు జీవనోపాధి అంశాలపై చర్చించి గ్రామైఖ్య సంఘాల ప్రతినిధులు ఆదర్శ గ్రామాల కళల లక్ష్యాన్ని సాధించాలని ఎపియం సూచించారు. ఈ సమావేశంలో ఎపియం లక్ష్మీనారాయణ, వెలుగు సిసిలు నారాయణమ్మ, మస్తాన్ రెడ్డి, కాశయ్య, సిబ్బంది, విఓఏలు పాల్గొన్నారు.

## భూసార పరీక్షలపై అవగాహన



కురిచేడు, మేజర్‌న్యూస్: మండలంలోని కల్లూరు, బోధనంపాడు, కురిచేడు గ్రామాల్లో భూసార పరీక్ష ఫలితాల కార్డుపై అవగాహన కార్యక్రమం బుధవారం నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అధికారి డి.ఆర్.సి.వ్యవసాయాధికారిని వి.వి.శేషమ్మ భూసార పరీక్షా ఫలితాల కార్డు నేల ఆరోగ్యం గురించి వివరించి వీటి ఆధారంగా వివిధ పంటలలో ఎరువుల యాజమాన్యం, సేంద్రియ మరియు జీవన ఎరువుల ప్రాముఖ్యత, వాటి వాడకం గురించి వివరించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయధికారి బి. సంపత్ కుమార్ మాట్లాడుతూ రైతులందరూ దాన్యం కొనుగోలు సెంటర్ నందు మాత్రమే ధాన్యాన్ని అమ్ముకోవాలని తెలిపారు. అనంతరం నేల ఆరోగ్యం, భూసార పరీక్షా విధానం, ఫలితాల వివరణ, సమస్యాత్మక భూములను బాగుగా చేయుట, జీవన ఎరువుల గురించిన కరదీపికలను రైతులకు అందజేశారు.ఈ కార్యక్రమంలో ఆయా గ్రామాల వి.ఎ.ఎ.లు, రైతులు పాల్గొన్నారు.

# జనాభా పెరుగుదలకు తగినట్టుగా వ్యవసాయ ఉత్పత్తులు కావాలి



సూర్య ప్రతినిధి, బాపట్ల మేజర్‌న్యూస్: వ్యవసాయ రంగాల్లో ఉత్పాదకత పెరగాలని జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్ కుమార్.వి, తెలిపారు. స్వర్ణాంధ్ర లక్ష్య సాధనలో ప్రాథమిక సెక్టార్లపై సంబంధిత శాఖల అధికారులతో కలెక్టర్ బుధవారం స్థానిక కలెక్టరేట్ లో సమావేశం నిర్వహించారు. జనాభా పెరుగుదలకు తగినట్టుగా వ్యవసాయ ఉత్పత్తులు అధికం కావాలని కలెక్టర్ చెప్పారు. ప్రజల తలసరి ఆదాయం పెరగాలంటే అన్ని పంటలు ప్రజలకు అందుబాటులో ఉండాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను సాధించాలన్నారు. 41 అంశాలలో పురోగతి సాధించాలని అధికారులకు ఆయన మార్గ నిర్దేశం చేశారు. ప్రభుత్వం నిబంధనలు, ప్రామాణికలను పాటించాలని సూచించారు. ఉద్యాన పంటల సాగు లక్ష్యం 500 హెక్టార్లు ఉండగా, 60 శాతం విస్తరణ జరగక పోవడం ఏమిటని అధికారులను నిలదీశారు. ఉద్యాన పంటలు విస్తీర్ణం లక్ష్యం మేరకు నూరు శాతం సాధించాలన్నారు. ముఖ్యంగా చిరుధాన్యాల ఉత్పత్తులు మరింత పెరగాలన్నారు. మినుము, చెరుకు, పత్తి పంటల విస్తీర్ణం పెంచాలన్నారు. రసాయన ఎరువుల వాడకాన్ని తగ్గించుకోవడానికి గ్రామాలలో ఏర్పాటుచేసిన కమిటీలు క్షేత్రస్థాయిలో పనిచేయాలన్నారు. వ్యవసాయానికి 12 అంశాలు, ఉద్యాన వన పంటలకు 51 అంశాలు, పట్టు సాగులో ఆరు అంశాలు, పశుసంవర్ధక శాఖకు 17 అంశాలు, మత్స్య శాఖకు 9 అంశాలు, మార్కెటింగ్ శాఖలో మూడు అంశాల ప్రామాణిక లక్ష్యాలను చేరుకోవాలన్నారు. శనగ పంట విత్తనాలను రైతులకు అందుబాటులో ఉంచాలని సూచించారు. రైతు సేవ కేంద్రాలలో అన్ని రకాల సేవలు రైతులకు అందించడమే ముఖ్య ఉద్దేశమన్నారు. అలాగే పంటలకు అవసరమైన ఎరువులు, పురుగు మందులు అందుబాటులో ఉంచాలని అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో సిపిఓ షాలేమురాజు, వ్యవసాయ శాఖ డిడి అన్నపూర్ణ, మార్కెటింగ్ శాఖ రాంబాబు, మార్క్ ఫెడ్ జిఎం కరుణశ్రీ, పశుసంవర్ధక శాఖ జెడి వేణుగోపాల్, మత్స్యశాఖ డీడీ గాలి దేముడు, పౌరసరఫరాల సంస్థ డిఎం శ్రీలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు రూ.10 వేలు పెన్షన్ అందేలా చర్యలు తీసుకోవాలని డిమాండ్





చీరాల, మేజర్‌న్యూస్: ప్రపంచ దివ్యాంగుల దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక అంబేద్కర్ భవన్‌లో దివ్యాంగుల ఆత్మగౌరవం, హక్కుల సాధన కోసం దివ్యాంగుల పోరాట సమితి బాపట్ల జిల్లా ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా చీరాల ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు, ప్రముఖ వైద్య నిపుణులు, హైమా హాస్పి టల్స్ అధినేత డాక్టర్ సుబ్బారావు హాజరయ్యారు. ఈ కార్యక్రమానికి దివ్యాంగుల పోరాట సమితి జిల్లా కార్యదర్శి సునీత అధ్యక్షత వహించారు. దివ్యాంగుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఓబులేసు మాట్లాడుతూ, ఇటీవల ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రకటించిన ఏడుహామీలలో దివ్యాంగుల సంక్షేమానికి సంబంధించిన అంశాలు ఆశాజనకమని అన్నారు. దివ్యాంగులకు ఎలాంటి నిబంధనలు లేకుండా ప్రతి ఒక్కరికి నెలకు రూ.10,000 పెన్షన్ అందేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.అలాగే నివేశస్థలం లేనివారికి స్థలం, స్థలం ఉన్నాకానీ పక్క గృహం లేనివారికి గృహం కేటాయించేలా ప్రభుత్వం సాయపడి చేయాలని విజ్ఞప్తి చేశారు.ఈ సందర్భ ంగా ఆర్డీవో చంద్రశేఖర్ నాయుడు మాట్లాడుతూ, "చీరాల నియోజకవర్గంలో నిర్వాసితులైన దివ్యాంగులు ఉంటే, సోమవారం జరిగే ప్రజా విజ్ఞప్తుల దినోత్సవంలో అర్జీలను అందజేయాలని ఆ వచ్చిన అర్జీలను పరిశీలించి అర్హులైన వారందరికీ సహాయం అందించేందుకు చర్యలు తీసుకుంటాం" అని హామీ ఇచ్చారు. దివ్యాంగులు శారీరకంగా బలహీనంగా ఉన్నప్పటికీ మానసికంగా అత్యంత ధైర్యంగా, పరిప క్వతతో వ్యవహరించడం అభినందనీయం అని తెలిపారు. సకలాంగుల సమాజం దివ్యాంగుల ప్రతిభను గుర్తించి చేయూత నందించాల్సిన బాధ్యత ఉందన్నారు.ఈ కార్యక్రమం విజయవంతం కావడానికి సహకరించిన అందరికీ దివ్యాంగుల పోరాట సమితి సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి జిల్లా కార్యదర్శి బత్తుల శామ్యూల్, ఏ. బాబూరావు, రాష్ట్ర అధ్యక్షుడు ఇండ్ల ఓబులేసు, శారీరక వికలాంగుల కార్యదర్శి మురళీమోహన్, సలహాదారు దత్తాత్రేయ, లార్డ్ ఆర్గనైజేషన్ డైరెక్టర్ ఆవుల కళ్యాణి, జనసేన దివ్యాంగ విభాగం అధ్యక్షుడు ఆదిశేషు, రిటైర్డ్ ఎంఈఓ హరిహరరావు, ఊర మస్తాన్ రావు, నాగేశ్వరరావు, సునీత తదితరులు పాల్గొన్నారు.

# కేంద్ర విత్తన చట్టం, విద్యుత్ బిల్లు జీఓను రద్దు చేయాలి

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్ : కేంద్రప్రభుత్వం, విత్తనచట్టం, విద్యుత్ బిల్లును సవరిస్తూ తీసుకువచ్చిన జీఓ రద్దుచేయాలని కోరుతూ రైతుసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం రాత్రి ఆ జీఓ ప్రతులను దహనం చేశారు. ఈ సందర్భంగా రైతుసంఘం జిల్లా నాయకులు టి.శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్ర పరిధిలో ఉన్న వ్యవసాయం, విద్యుత్ బిల్లులను కేంద్రప్రభుత్వం ఆధీనంలోకి తీసుకొని పార్లమెంట్‌లో 11వ తేదిన చర్చకు అవకాశం కల్పించిందన్నారు దీనికి వ్యతిరేకంగా ఎస్‌కెఎం పిలుపులో భాగంగా అమ్మనబ్రోలులో జీఓ కాపీలను దహనం కార్యక్రమం నిర్వహించడం జరిగిందన్నారు, ఈ బిల్లు అమలులోకి వస్తే కార్పోరేట్ కంపెనీల చేతుల్లోకి పూర్తిగా విత్తన, విద్యుత్‌రంగాలు వెళతాయన్నారు. తద్వార భవిష్యత్‌లో రైతులు ప్రజలు నష్టపోతారన్నారు. ఈ బిల్లు అమల్లోకి వస్తే గుత్తాదిపత్యం కార్పోరేట్ చేతుల్లోకి పూర్తిగా వెళ్ళుతుందన్నారు దీనికి వ్యతిరేకంగా రైతాంగం ఐక్యంగా ఉద్యమించాలని పిలుపు నిచ్చారు. ఈ


కార్యక్రమంలో రైతుసంఘం నాయకులు రావెళ్ళ వెంకట్రావు,చెరుకూరి వాసు, ప్రభుదాస్, గాదె నాగేశ్వరరావు, ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.



## 12న ఎన్‌ఎస్‌ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ సమావేశానికి ఆహ్వానం

– హర్షప్రీతం దేవకుమార్ –

ఒంగోలు, మేజర్‌న్యూస్ : ఈనెల 12వ తేదీన ఒంగోలులోని ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ మీటింగ్ జరుగుతుందని కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవకుమార్ తెలియజేశారు. బుధవారం రాష్ట్ర ఎన్ఎస్ఎస్ ఆఫీసర్ డాక్టర్ మద్దినేని సుధాకర్ ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్‌ను ఉద్దేశించి మాట్లాడుతూ స్పెషల్ క్యాంపు విధివిధానాలు రెగ్యులర్ ప్రోగ్రామ్స్ గురించి ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్స్ కి దిశ నిర్దేశం చేసి ఎన్ఎస్ఎస్ కార్యక్రమాలతో కమ్యూనిటీని ఏవిధంగా భాగస్వామ్యం చేయాలి గ్రామీణ అభివృద్ధిలో ఎన్ఎస్ఎస్ పాత్ర అలాగే అర్బన్ ఏరియాలో చెట్ల పెంపకం పారిశుధ్యం వయోజన విద్య బాల్యవివాహాలు హెచ్ఐవి అవేర్నెస్ క్యాన్సర్ అవేర్నెస్ ప్రోగ్రాం, ఆల్కహాల్ డ్రగ్స్ నివారణ చర్యలను ఏ విధంగా నివారించాలి మరియు నిషేధించాలి అని ఎన్ఎస్ఎస్ వాలంటీర్స్ ఏ విధంగా భాగస్వామ్యం చేయాలి అనే అంశాలపై మాట్లాడుతూరు. ఈ కార్యక్రమానికి ఆంధ్ర కేసరి విశ్వవిద్యాలయం ఉప కులపతి ప్రొఫెసర్ డివిఆర్ మూర్తి, రిజిస్ట్రర్ బి. హరిబాబు యూనివర్సిటీ కాలేజీ ప్రిన్సిపాల్ ప్రొఫెసర్ నిర్మలమని యూనివర్సిటీ ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డాక్టర్ మండే హర్ష ప్రీతం దేవకుమార్ పాల్గొంటారు.

## సిఐటియు వాల్ పోస్టరు ఆవిష్కరణ

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: ఈ నెల 31 నుండి జనవరి 4వ తేది వరకు విశాఖలో జరిగే ఆల్ ఇండియా మహసభలకు సంబందించిన వాల్ పోస్టరును బుధవారం మండలంలోని ఉప్పుగుండూరులో సిఐటియు రాష్ట్ర కార్యదర్శులు కె.ఉమామహేశ్వరరావు, ముజఫర్ హమ్మద్ ,దయా రమాదేవిలు ఆవిష్కరించారు. ఉ సందర్భంగా సచివాలయ సిబ్బంది ,పంచాయతీ కార్మికుల తో జరిగిన సమావేశంలో వారు మాట్లాడుతూ కార్మికుల హక్కులను కాలరాస్తూ కేంద్రరాష్ట్ర ప్రభుత్వాలు తీసుకువచ్చిన నాలుగు లేబర్ కోడ్‌లు యజమానులకు బానిసలుగా మార్చేవిదంగా ఉన్నాయని విమర్శించారు. కార్మికులు పోరాడి సాదించుకున్న 8 గంటల పనివిదానాన్ని 12 గంటలకు పెంచడం దుర్మార్గమైన చర్యఅన్నారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా అధ్యక్షులు కాలం సుబ్బారావు, మండల కన్వీనరు జి.బసవపున్నయ్య, రైతుసంఘం జిల్లా ఉపాదక్షులు టి.శ్రీకాంత్, భవననిర్మాణ సంఘం జిల్లా అధ్యక్షులు ఎన్ రామారావు, రజకవృత్తిదారుల సంఘం నాయకులు కె శ్రీనివాసరావు,పంచాయతీ యూనియన్ నాయకులు ఏలీషా, సచివాలయ సిబ్బంది, పంచాయతీ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## ప్రజలకు అందుబాటులో సమస్యలు పరిష్కరించాలి: తహసీల్దార్



ముండ్లమూరు,మేజర్‌న్యూస్: రెవెన్యూఅధికారులు ప్రజలకు అందు బాటులో ఉండి సమస్యలు పరిష్కరించాలని తాహసిల్దార్ లక్ష్మీనారాయణ కోరారు. రెవెన్యూశాఖ సంబంధించిన విషయములపై వీఆర్వోలతో సర్వే యర్లతో, డిజిటల్ అసిస్టెంట్లతో సమావేశంను తాసిల్దార్ నిర్వహించారు. ఈ సమావేశంలో సచివాలయంలో ప్రభుత్వ నిర్ణయించిన ధరల కంటే ఎక్కువ ఫీజు వసూలు చేయకూడదని, ఎక్కువ ఫీజులు వసూలు చేసినట్లు తన దృష్టికి వస్తే చర్యలు తప్పవు అన్నారు. పలువురు అధికారులు పాల్గొన్నారు.

## వాటర్ ట్యాంకులు క్లీన్ చేయించిన అధికారులు

ముండ్లమూరు, మేజర్‌న్యూస్: మంచినీటి వాటర్ ట్యాంకులు అధికారులు శుభ్రం చేయించారు. మండలంలోని శంకరాపురం గ్రామంలో జల రక్ష మాస కార్యక్రమం లో భాగంగా రెండు సంప్ లు క్లీన్ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో తెలుగు దేశం పార్టీ అధ్యక్షులు పార్టీ అధ్యక్షులు కూరపాటి శీను, సర్పంచ్ మహాశ్వరీ నారాయణ స్వామి, ఏఈ హనుమాన్ బాబు, ఇంజనీరింగ్ అసిస్టెంట్ సుధా, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## జిల్లా పోలీసు పనితీరుపై గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి సమీక్ష



ఒంగోలు, మేజర్‌న్యూస్ : నేరాలు నియంత్రణ,లా అండ్ ఆర్డర్ పరిస్థితులు, కీలక కేసుల పురోగతి, గంజాయి రవాణా/విక్రయం నియంత్రణ, క్రైమ్ మేనేజ్‌మెంట్ వంటి పలు అంశాలపై గుంటూరు రేంజ్ ఐజి సర్వ శ్రేష్ట త్రిపాఠి, జిల్లా ఎస్పీ వి.హర్షవర్ధన్‌రాజుతో కలిసి పోలీసు అధికారులతో సింగరాయకొండ పోలీస్ సర్కిల్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. సమావేశంలో జిల్లాలో నమోదైన కేసుల వివరాలను ఐజి సమీక్షించి, వాటి ప్రస్తుత స్థితిగతులపై సమగ్రంగా ఆరాతీశారు.పోలీస్ స్టేషన్ పరిధిలో ఎక్కువగా నేరాలు జరిగే ప్రాంతాలను గుర్తించి, ఆ ప్రాంతాల్లో పెట్రోలింగ్, గస్తీ నిర్వహణను మరింత బలోపేతం చేసి నేరాల నియంత్రణపై ప్రత్యేక శ్రద్ధ పెట్టాలని సూచించారు. నేర దర్యాప్తుల్లో వృత్తి నైపుణ్యం, ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి ముద్దాయిలను గుర్తించి అరెస్ట్ చేయాలన్నారు. ప్రజా భద్రతను అత్యంత ప్రాధాన్యతగా భావించి, కేసులు తగ్గించుటకు మరింత చర్యలు తీసుకోవాలన్నారు. పెండింగ్‌లో ఉన్న కీలక కేసుల విచారణను వేగవంతం చేసి, నిందితులకు చట్టపరమైన శిక్షలు విధించేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఈ సమావేశంలో ఒంగోలు డిఎస్పీ ఆర్.శ్రీనివాసరావు, దర్శి డిఎస్పీ లక్ష్మీనారాయణ, కనిగిరి డిఎస్పీ సాయి ఈశ్వర్ యశ్వంత్, సిఐలు హాజరత్తయ్య, నాగరాజు, రామారావు, ప్రసాద్, రాజేష్ కుమార్ మరియు ఎస్సైలు పాల్గొన్నారు.

## దశదినకర్మ వేడుకల్లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని శిలంవారిపల్లె గ్రామానికి చెందిన విశ్రాంత ప్రత్యేక కలెక్టర్ పిడుగుబాబురావు మాతృమూర్తి మంగమ్మ దశదినకర్మ వేడుకల్లో బుధవారం కనిగిరి శాసనసభ్యులు డాక్టర్ ముక్కు ఉగ్రనరసింహారెడ్డి, కనిగిరి నియోజకవర్గ జనసేన సమన్వయకర్త వరికూటి నాగరాజు పాల్గొని మంగమ్మ చిత్రపటానికి నివాళులర్పించారు. ఈకార్యక్రమం లో ఎమ్మెల్యే ఉగ్రనరసింహారెడ్డి, జనసేన సమన్వయకర్త నాగరాజు,మండల టిడిపి అధ్యక్షుడు బొబ్బూరి రమేష్, జనసేన కన్వీనర్ జానపాటి రాజా, షేక్ అబ్దుల్లా, టి.శేషయ్య, పలువురు నాయకులు అభిమానులు ఉన్నారు.

## కొనకనమిట్లలో స్క్రబ్ టైఫస్ కలకలం

### అంబాపురంలో ఒకరికి వ్యాధి నిర్ధారణ



కొనకనమిట్ల, మేజర్‌న్యూస్: కొనకనమిట్ల మండలంలో స్క్రబ్ టైఫస్ వ్యాధి కలకలం సృష్టించింది. తాజాగా మండలంలోని అంబాపురం గ్రామంలో ఒక వ్యక్తికి ఈ వ్యాధి సోకినట్లు ప్రభుత్వ వైద్యులు గుర్తించారు. వ్యాధి నిర్ధా రణ అయిన బాధి తుడికి మెరుగైన వైద్య సేవలు అందించడం కోసం వెంటనే ఒంగోలు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. ప్రస్తు తం అతనికి అక్కడ చికిత్స జరుగుతోంది. ఈ విషయాన్ని ప్రభుత్వ వైద్యురాలు డాక్టర్ సురేఖ వెల్లడించారు.ఈ నేపథ్యంలో, వ్యాధి వ్యాప్తిని అరికట్టేందుకు మండలంలోని ప్రజలందరూ తగు జాగ్రత్తలు పాటించాలని, పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, పురుగులు కుట్టకుండా నివారణ చర్యలు తీసుకోవాలని తెలిపారు.స్క్రబ్ టైఫస్ అనేది పురుగులు కాటు ద్వారా సంక్రమించే ప్రమాద కరమైన బ్యాక్టీరియా వ్యాధని. ప్రజలు అప్రమత్తంగా ఉండాలని వైద్యులు సూచిస్తున్నారు.



## హిందీ మెటీరియల్ ఆవిష్కరించిన డీఈఓ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: విద్యార్థులు హిందీ మెటీరియల్‌ను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా విద్యాశాఖ అధికారి కుమార్ తెలిపారు. విద్యాశాఖ కార్యాలయంలో కొత్తపట్నం, హైస్కూల్లో హిందీ ఉపాధ్యాయుడిగా పనిచేయుచున్న పల్లె కృష్ణ మూర్తి 10వ తరగతి విద్యార్థులకు హిందీలో మెరుగైన మార్కులు రావాలని ఉద్దేశంతో తయారు చేయడం జరిగిం దన్నారు. ఈ పాఠ్య మెటీరియల్ డిఇఓ ఏ కిరణ్ కుమార్ ఆవిష్కరిస్తూ ఈ మెటీరియల్‌ఎస్ ఇఆర్‌టిఎస్ ఇఆర్‌టి రూపొందించిన 10వ తరగతి హిందీ పాఠ్యపుస్తకం ఆధారంగా తయారు చేయబడి, వెనుకబడిన విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించుటకు ఉపయోగపడుతుందని, విద్యార్థులకు ఉచితంగా ఈ మెటీరియల్ ను అందించారని, విద్యార్థుల భాషా నైపుణ్యాలను మెరుగుపరచడం, పరీక్షా సన్నద్ధతకు సహాయం చేయడం, గ్రామీణ మరియు పట్టణ విద్యార్థుల మధ్య అంతరాన్ని తగ్గించడం, గవర్నమెంట్ పాఠశాల విద్యార్థులు మెరుగైన మార్కులు సాధించడానికి ఉపయోగపడుతుందని ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ సామా సుబ్బారావు, యలగాల సంజీవరావు, శాతల బాలాజీ, మద్దిరాల శరత్ చంద్ర బాబు, కర్ర దేవసహాయం, ఊటికొండ చంద్రశేఖర్, ఖాన్ మ్యాథ్స్ కోచింగ్ సెంటర్ డైరెక్టర్ పఠాన్ అహ్మద్ ఖాన్, బొజ్జా ఆంజనేయులు తదితరులు పాల్గొన్నారు.

## విజన్ మాడ్యూల్ కార్యాచరణ ప్రణాళికపై శిక్షణ

కొత్తపట్నం, మేజర్‌న్యూస్: మండలం మహిళా సమైక్య మోడల్ కమ్యూనిటీ లెవెల్ ఫెడరేషన్‌గా రాబోయే ఐదు సంవత్సరాల కాలంలో మండలాన్ని మోడల్‌గా ఎంచుకొని పనిచేయుటలో భాగంగా రెండవ రోజు శిక్షణ నిర్వహించినట్లు ఏపీఎం బలగాని ప్రసాదరావు తెలిపారు. కార్యక్రమంలో మండల సమాఖ్య సభ్యులకు సభ్యురాలు వ్యక్తిగతముగా, కుటుంబ పరం గా గ్రామ పరం గా ఇప్పటి వరకు సంఘం ద్వారా వారి వారి జీవితాల్లో వచ్చిన మార్పులు, పొందిన ప్రయోజనాలు, సాధించిన విజయాలు, సమకూర్చుకున్న ఆస్తులు, రాబోవు ఐదు సంవత్సరాలలో ఇంకా ఎలా అభివృద్ధి చెందాలో అంశాలపై శిక్షణ కార్యక్రమంలో ఈసి సభ్యులు టీమ్‌లుగా ఏర్పడి ఒకరికొకరికి చర్చ ద్వారా తెలుసు కోవటం జరిగిందని ఏపిఎం బలగాని శ్రీనివాస ప్రసాద్ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం బి. శ్రీనివాస ప్రసాద్, మండల అధ్యక్షురాలు వంగివరపు ఏ సమ్మ, సీసీలు, రామారావు, సుధాకర్, ఝాన్సీ, అకౌంటెంట్ హర్షణ, వివో ఏలు గ్రామ సంఘ అధ్యక్షులు పాల్గొన్నారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com
PRAKASAM ప్రకాశం BAPATLA బాపట్ల

## బెంగళూరులో గంగసాని కుటుంబం సందడి
### వైభవంగా డాక్టర్ రితేష్‌రెడ్డి జన్మదిన వేడుకలు



పామూరు, మేజర్‌న్యూస్: పామూరు మండల వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు గంగసాని హుస్సేన్ రెడ్డి, పామూరు ఎంపీపీ గంగసాని లక్ష్మి దంపతుల పెద్ద కుమారుడు డాక్టర్ రితేష్‌రెడ్డి 24వ జన్మదిన వేడుకలు బుధవారం బెంగళూరులో ఘనంగా జరిగాయి. కుటుంబ సభ్యులు, బంధుమిత్రుల నడుమ కేక్ కటింగ్ చేశారు. బెంగళూరులో నిర్వహించిన డాక్టర్ రితేష్ రెడ్డి జన్మదిన వేడుకలలో తల్లి తండ్రులు గంగసాని లక్ష్మీ, గంగసాని హుస్సేన్ రెడ్డిలు కుమారుడు వేడుకల్లో రితేష్ రెడ్డికి జన్మదిన కేక్ కట్ చేసి తినిపించారు. డాక్టర్ గంగసాని రితేష్ రెడ్డికి నిండునూరేళ్ల ఆయురారోగ్యాలు భవిష్యత్తులో ఉన్నతమైన సేవా స్థాయికి ఎదగాలని దీవించారు. పర్యవేక్షణ, సేవాభావం, సమాజంపట్ల బాధ్యత వంటి విలువలతో ముందుకు సాగుతున్న రితేష్ రెడ్డిపై కుటుంబ సభ్యులు విశేష గర్వాన్ని వ్యక్తం చేశారు.

## ఆక్రమణదారులపై చర్యలు తీసుకోవాలి



సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: మండలంలోని డిజిపేట యస్సీకాలనీలో ప్రభుత్వ స్థలాన్ని అక్రమించినవారిపై చర్యలు తీసుకోవాలని డిజిపేటకు చెందిన మండల టిడిపి యస్సీసెల్ అధ్యక్షుడు కువ్వారపు యేసురత్నం బుధ వారం స్థానిక ఎంపీడీఓ ప్రతాప్ రెడ్డికి మండల టిడిపి సీనియర్ నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు సమక్షంలో వినతిపత్రం అందజేశారు. డిజిపేట యస్సీపాలెం నందు గతంలో పంచాయతీ నిధులతో ప్రభుత్వ స్థలంలో నిర్మించిన అరుగు(రచ్చబండ)ను ఎస్సీపాలెంకు చెందిన కొందరు తొలగించి ప్రభుత్వ స్థలాన్ని ఆక్రమించుకుని చుట్టూ ప్రహరీగోడ నిర్మించారని అధికారులు పరిశీలించి ఆక్రమణదారులపై చర్యలు తీసుకుని రచ్చబండ నిర్మించాలని అరుగు ఎంతోమందికి ఉపయోగపడుతుందని విచారించి న్యాయం చేయాలని ఎంపిడిఒకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు మన్నేపల్లి శ్రీనివాసులు, కె.యేసురత్నం, బోయిన మాలకొండయ్య ఉన్నారు.

## బిక్షదాతలకు స్వాముల అభినందనలు

సిఎస్‌పురం, మేజర్‌న్యూస్: సిఎస్‌పురంలోని పామూరు వెళ్లే రహదారి నందుగల అయ్యప్పస్వామి పీఠం నందు అయ్యప్ప, శివ, ఆంజనేయ, గోవింద, భవానీ మాలధారణ స్వాములకు సిఎస్ పురం పట్టణానికి చెందిన టీడీపీ ప్రముఖ నాయకులు సంగిశెట్టి రమేష్ సోదరుడు సంగిశెట్టి సురేష్ వైష్ణవి దంపతులు కుమారుడు శ్యామదర్షన్ పుట్టినరోజు సందర్భంగా బిక్షవసతి కల్పించారు. ఈ సందర్భంగా బిక్షవసతి కల్పించిన బిక్షదాతలను పీఠం నిర్వాహకులు మాలధారణ స్వాములు అభినందనలు తెలిపి చిరంజీవి శ్యామదర్షనుకు ఆశీస్సులు అందజేసి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు.



# కనిగిరి ఎమ్మెల్యే ఉగ్రను కలిసిన ఎస్టీఆర్, మురహరి

హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: కనిగిరి అభివృద్ధి కొరకు రిలయన్స్ బయో గ్యాస్ ప్లాంట్ ఏర్పాటుతో మన కూటమి ప్రభుత్వ దాతృత్వానికి నమస్కరిస్తూ ఫ్లోరైడ్ నిర్మూలనే ధ్యేయంగా ఉగ్ర నరసింహారెడ్డి తీసుకువచ్చిన ఇంటింటికి సురక్షిత మంచినీరు సరఫరా పథకాలను ప్రజలకు చేరవేస్తూ రాష్ట్రంలోనే అత్యంత ప్రతిష్టాత్మకంగా, ఆదర్శ వంతంగా నిలిచిన కనిగిరి ప్రభుత్వ ఆసుపత్రి, తల్లి బిడ్డ క్షేమం కోసం ఆదర్శంగా నిలిచిన కంగారు మదర్ కేర్ నమూనాలు అభినందిస్తూ నిత్యం ప్రజల్లో ఉంటు ప్రజా సమస్యలను ఎమ్మెల్యే దృష్టికి తీసుకువస్తూ తెలుగుదేశం పార్టీ అభ్యున్నతికై పాటుపడతానని మనస్ఫూర్తిగా తెలియజేసుకుంటూ రెండు రోజుల మండల అధ్యక్షులు, ప్రధాన కార్య దర్శుల శిక్షణా తరగతులలో నన్ను భాగస్వామిగా చేరుస్తూ నా నైపుణ్యాన్ని నా కార్యదీక్షతను గుర్తిస్తూ అన్నదాత సుఖీభవ గ్రూప్ ద్వారా నాకు శిక్షణను అందించి రైతు, కార్మిక కర్షక శ్రామిక వర్గాల ఆశయాలకు నన్ను చేరవేస్తూ ఎల్లవేళలా



ప్రోత్సహిస్తున్న తెలుగుదేశం పార్టీ మరియు కనిగిరి శాసనసభ సభ్యులు ముక్కు ఉగ్రనరసింహారెడ్డి ఆశయాలకు అనుగుణంగా పనిచేస్తానని మనసా వాచా కర్మణా పార్టీ నిర్మాణం కొరకు కృషి చేస్తానని ప్రమాణం చేస్తూ మన అందరి తెలుగుదేశం పార్టీ కుటుంబ సభ్యుడు హనుమంతునిపాడు మండల పార్టీ అధ్యక్షులు సానికొమ్ము తిరుపతిరెడ్డి మరియు ప్రధాన కార్యదర్శి మురహరి నరసయ్య తెలియ జేశారు. కార్యక్రమంలో చీకటి వెంకటసుబ్బయ్య, పెంచికల రామకృష్ణ, నాయకులు పాల్గొన్నారు.

# తెగుళ్ల నివారణకు సస్యరక్షణ చర్యలు చేపట్టాలి

కనిగిరి, మేజర్‌న్యూస్: మండలంలోని వంగపాడు, గురవాజిపేట గ్రామ రైతు సేవా కేంద్రాల వద్ద వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో పొలం పిలుస్తుంది కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఆయా గ్రామాలలో సాగు చేస్తున్న కంది, శనగ, వరి, మినుము పంటలను పరిశీలించారు. ఈ సంధర్భంగా మండల వ్యవసాయ అధికారి షేక్ జైనులాబ్దీన్ మాట్లాడుతూ కంది పంటలో మచ్చల పురుగు నివారణకు తగు సలహాలు, సూచనలు చేశారు. డ్రిప్, స్ప్రింక్లర్లు రాయితీ పై అందిస్తున్నామని రైతులకు వివరించారు. ఈ కార్యక్రమంలో గ్రామ వ్యవసాయ సహాయకులు పి.రవి, యం.నవ్య, పశుసంవర్ధక సిబ్బంది ఏ.నరేంద్ర, గ్రామ నాయకులు రమేష్ రెడ్డి, సూర్య నారాయణ, ఆయా గ్రామ రైతులు పాల్గొన్నారు.




## మానవ హక్కుల పరిరక్షణ మనందరి బాధ్యత
### 5కె రన్‌లో ఎమ్మెల్యే బీఎన్ విజయకుమార్

నాగులుప్పలపాడు, మేజర్‌న్యూస్: 77వ మానవహక్కుల దినోత్సవం సందర్భంగా మండ లంలో ఏర్పాటు చేసిన 5కె రన్ - 2025ను ఎమ్మెల్యే బి.ఎన్.విజయకుమార్ జెండా ఊపి ప్రారంభించారు. స్థానిక బస్టాండ్ వద్దకు చేరు కొని, మానవహారం నిర్వహించారు. మానవ హక్కుల ప్లేకార్డ్స్ ప్రదర్శించి, 'మానవ హక్కుల ప్రతిజ్ఞ చేశారు. నేను మానవ హక్కుల ప్రాముఖ్యతను గుర్తించి, అందరి జీవితం, స్వేచ్ఛ, సమానత్వం, మర్యాదను రక్షించడానికి నా సామర్థ్యం ప్రకారం కృషి చేస్తాను. వివక్ష, అత్యాచారాలు, అన్యాయాలను వ్యతిరేకిస్తూ, ప్రతి మనిషిని గౌరవిస్తూ, సార్వత్రిక మానవ హక్కుల ప్రకటన సూత్రాలను పాటిస్తాను. అంటూ ప్రతిజ్ఞ చేసారు. తదనంతరం జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నందు ఏర్పాటు చేసిన కార్యక్రమం లో 5కె రన్ విజేతలకు వివిధ కేటగిరిల క్రింద 12 మందికి ప్రత్యేక బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ కె. ప్రవీణ్ కుమార్, ఎంఇఓ రమణయ్య, డిప్యూటీ ఎం పీడిఓ, ఎస్.ఆశాజ్యోతి, ఏఓయుఎండి. మూర్తి, మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు తేళ్ల. మనోజ్ కుమార్, కిషోర్ బాబు మండల ఎస్సి సెల్ తెలగతోటి జాన్సన్, ప్రధాన ఉపాధ్యాయులు మందా కుమారి, మండలంలోని పలువురు ఉపాధ్యాయులు, వ్యాయామ ఉపాధ్యాయులు, పంచాయతీ అభివృద్ధి అధికారులు, సచివాలయం సిబ్బంది, వైద్యా ఆరోగ్య సిబ్బంది, విద్యార్థులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## సమగ్ర యాజమాన్య పద్ధతుల ద్వారా అధిక దిగుబడులు

పంగులూరు, మేజర్‌న్యూస్: సమగ్ర యాజమాన్య పద్ధతులు ఉపయోగి ంచుట వల్ల భూసారం భూసారం పెరిగి అధిక దిగుబడులు సాధించవచ్చని మండల వ్యవసాయ అధికారి డి సుబ్బారెడ్డి అన్నారు. పొలం పిలుస్తుంది కార్యక్రమంలో భాగంగా బుధవారం రామకూరు నార్నివారిపాలెంలో సమావేశాలు నిర్వహించారు. ఈ సమావేశంలో వ్యవసాయ అధికారి డి. సుబ్బారెడ్డి మాట్లాడుతూ ప్రతి రైతు తప్పనిసరిగా భూసార పరీక్షల ఆధారంగా ఎరువులు వాడవాలని తద్వారా ఎరువులు పై అధిక ఖర్చులు తగ్గించుకోవచ్చని అన్నారు. పంట అవశేషాలను కాల్చకుండా ఉండాలని వ్యవసాయ అధికారి రైతులను కోరారు. ప్రయోజనకరమైన సూక్ష్మజీవుల నాశనం అవుతుందని, తేమ నిలుపుకొనే సామర్థ్యం తగ్గుతుందని, నేల ఆమ్లత్వం పెరుగుతుందని, కాలుష్యం కారణంగా ప్రజారోగ్యానికి ముప్పు వాటిల్లుతుందని రైతులకు డి.సుబ్బారెడ్డి తెలిపారు. ఈ సదస్సులో వ్యవసాయ సహాయకుడు సిహెచ్.హరిబాబు, రైతులు పాల్గొన్నారు.

## గిరిజన గురుకుల బాలుర విద్యాలయాన్ని ఎమ్మెల్యే, కలెక్టర్ ఆకస్మిక తనిఖీ

చీమకుర్తి, మేజర్‌న్యూస్: చీమకుర్తిలోని ఆంధ్రప్రదేశ్ గిరిజన గురుకుల బాలుర విద్యాలయాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ పి.రాజాబాబు, శాసన సభ్యులు బిఎన్.విజయకుమార్‌తో కలసి ఆకస్మిక తనిఖీచేసి, విద్యాలయంలో విద్యార్ధులకు కల్పిస్తున్న సౌకర్యాలు, బోధన విధానం ను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ విద్యార్ధులతో కొంత సేపు ముచ్చటిస్తూ, సిలబస్ ఎంతవరకు అయింది, ఉపాద్యాయులు బోధన సక్రమంగా చెపుతున్నారా, స్టడీ మెటీరియల్ ఇచ్చారా, వందరోజుల ప్రాక్టీస్ విధానం గురించి అడిగి తెలుసుకు న్నారు. స్టడీ మెటీరియల్ ఇచ్చారని, సిలబస్ పూర్తి అయిందని విద్యార్ధులు జిల్లాకలెక్టర్‌కు తెలపడం జరిగింది. బోధనా సిబ్బంది విద్యార్ధులకు అర్ధమయ్యే రీతిలో బోధన చేసి, ఉతీర్ణతా శాతం పెంచేలా చూడాలన్నారు. విద్యార్ధులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని, టాయిలెట్లు పూర్తి పరిశుభ్రతతో ఉండాలన్నారు. అనంతరం విద్యాలయంలో టాయిలెట్లను పరిశీలించారు. మరమ్మత్తులకు గురైన టాయిలెట్లకు వెంటనే మరమ్మత్తులు చేయించాలని జిల్లా కలెక్టర్, అధికారులను ఆదేశించారు. జిల్లా కలెక్టర్ వెంట ఆర్డిఓ లక్ష్మీ ప్రసన్న, జిల్లా వైద్య ఆరోగ్యశాఖాధికారి డా. వెంకటేశ్వరరావు, డిటిడబ్ల్యూఓ శ్రీమతియా వరలక్ష్మి, స్థానికి రెవెన్యూ, విద్యాశాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

## అయ్యప్ప స్వాములకు మాల ధారణ చేసిన సర్పంచ్ బ్రహ్మారెడ్డి



హనుమంతునిపాడు, మేజర్‌న్యూస్: మండల పరిధిలోని దొడ్డి చింతల గ్రామానికి చెందిన అయ్యప్ప స్వాములు మాలధారణతో శ్రీ అయ్యప్ప స్వామి మొక్కుబడి తిర్చుకొనుటకు శ్యాబరిమళాయి వెళ్ళచున్న స్వాములతో స్వాగతం పలికిన సర్పంచ్ సానికొమ్ము బ్రహ్మారెడ్డి, గుమ్మ నాగూర్ మాజీ సర్పంచ్ మొనపాటి నారాయణ పప్పుల వెంకటేశ్వర్లు రెడ్డి, దొడ్డిచింతల చెరువు సర్పంచ్, తదితరులు అయ్యప్ప స్వాములు వారిని శబరిమలైకు పంపించడం జరిగింది.